ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# ప్రభాత వార్త
బుధవారం 02, నవంబర్ 2022 | 16 పేజీలు

## దళితులందరూ కోటీశ్వరులుగా ఎదగాలి



2లో...



## పాత పద్ధతుల్లోనే పామాయిల్ పేమెంట్లు

2 లో..

అశ్వారావుపేట-ప్రభాతవార్త

దాదాపు ఆరేళ్ళ తరువాత పామాయిల్ రైతులకు.., ఆయిల్‌ఫెడ్ ఇచ్చే పేమెంట్ల విషయంలో మళ్ళీ ఆనాటి పద్ధతి అమలుకాబోతున్నది. 2016 మే నెల వరకూ ఉన్న విధానాన్ని తిరిగి తీసుకువచ్చారు. స్థూలంగా విషయం ఏంటంటే.. ఒక నెలలో ప్రాసెస్ కాబడిన క్రూడ్ పామాయిల్‌ని, తెలంగాణా నూనెగింజల సమాఖ్య మార్కెటింగ్ చేసిన తరువాత, ఆ లాభాల నిష్పత్తి ప్రాతిపదికన మాత్రమే, ముడి పామాయిల్ గెలల ధరల స్థిరీకరణ ఉంటుంది. ఇందాక చెప్పినట్లు 2016 మే నెలదాకా ఇలానే కొనసాగింది.

- క్రూడాయిల్ అమ్మకాల ప్రాతిపదికన ధరల స్థిరీకరణ
- సమాఖ్యకు ఈ ఆయిలియర్‌లో రూ.33కోట్ల నష్టం
- ఆంధ్రా దిగుమతులకు అడ్డుకట్ట
- ఫ్యాక్టరీల వద్ద తగ్గనున్న రద్దీ
- సెప్టెంబర్ ఎరియర్స్ కష్టమే
- నష్టాలనుంచి ఫెడరేషన్‌ని కాపాడే ప్రక్రియ

## ధాన్యం సేకరణకు ప్రణాళిక సిద్ధం

- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 368 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు
- ధాన్యసేకరణలో అధికారులకు దిశానిర్దేశం
- కొనుగోలు కేంద్రాలలో రైతులకు సకల సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలి
- దళారీ వ్యవస్థకు స్వస్తి పలికేలా చర్యలు
- నిబంధనలు అతిక్రమిస్తే కొనుగోలు కేంద్రాలపై కఠిన చర్యలు
- తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే రైస్‌మిల్లర్లపై క్రిమినల్ చర్యలు తప్పవు
- రాష్ట్ర సరిహద్దుల్లో ప్రత్యేక చెక్‌పోస్టులు ఏర్పాటు
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

2 లో..



ప్రభాతవార్త ప్రతినిధి భద్రాద్రికొత్తగూడెం

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ధాన్యం కొనుగోలులో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ పంటలను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది.

## నీకెంత నాకెంత

- కొత్తగూడెం మున్సిపాలిటీ అధికారుల పర్యవేక్షణ కరువు
- నీకెంత... నాకెంత అన్న చందంగా నడుస్తున్న వైనం
- 9వ వార్డులో కాంట్రాక్టర్‌పై చర్యలు ఎందుకు తీసుకోలేదు
- కలెక్టర్ సారూ... జర ఇటు చూడండి...
- కాంట్రాక్టర్లపై అధికారుల శీతకన్ను
- మున్సిపాలిటీ వర్కుల్లో క్వాలిటీ కరువు

2 లో..



## ఇక మట్టిపనులు ప్రయివేటుకే



ఇల్లెందు
జేకే-5 ఓసీ ఎక్స్‌టెన్షన్‌లో బొగ్గు, మట్టితీసే పనులన్నీ ప్రవేటుకే..
బొగ్గు తీసే పనులు ఇక ప్రవేటుకేనని యాజమాన్యం నిర్ణయం
అలా కాకుంటే నష్టం తప్పదని హెచ్చరిక..?

ఇల్లెందు, ప్రభాతవార్త :
సింగరేణి ఇల్లెందు ఏరియా మనుగడ నిలవాలంటే జేకే-5 ఓసీ ఎక్స్‌టెన్షన్ పనుల్ని ప్రవేటు పరం చేయాల్సిందేనని యాజమాన్యం నిర్ణయించింది. అలా కాకుంటే తీవ్ర నష్టాలు ఏర్పడి అసలుకే ఎసరొస్తుందని భావిస్తుంది. దీనిపై కార్మిక సంఘాలు పెడార్థం తీసుకుంటున్నాయని యాజమాన్యం ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తుంది. వివరాల్లోకి వెళితే.. ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓసీ ఎక్స్‌టెన్షన్ పనులకు యాజమాన్యం శ్రీకారం చుట్టునుంది. గతంలో ఇక్కడున్న ఓసీలో మట్టితీసే పనులు ప్రవేటు కంట్రాక్టర్లకు ఇవ్వగా, బొగ్గు తీసే పనులు సింగరేణి కార్మికులు చేపట్టే వారు.

5 లో..

# పాత పద్ధతుల్లోనే పామాయిల్ పేమెంట్లు

(మొదటి పేజీ తరువాయి..)

రైతు పండించిన పంటను ఫ్యాక్టరీల్లో గానుగ ఆడి తద్వారా వచ్చిన ఇన్‌పుట్‌ని అమ్మి, దానిద్వారా వచ్చిన లాభాల ఆధారంగానే, ఉత్పత్తిదారునికి 75శాతం, ఫెడరేషన్‌కి 25శాతం దామాషాలో పంపకాలు జరిగేవి. 2009 సంవత్సరంలో ఆనాటి అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమీషనర్ చెల్లప్ప సమక్షంలో, రైతుల తరఫున మల్‌రెడ్డి పూర్ణచంద్రారెడ్డి తదితరులు ఇలాంటి ఒప్పందంమీద సంతకాలు చేశారు. అప్పటినుంచీ అదే పద్ధతి నడిచింది. ఐతే అదే ఏడాది జూన్ నుంచీ దీన్ని మార్చి ఇన్‌పుట్స్ అమ్మకాలకు ముందే ఒక ధరను ప్రకటించడం మొదలెట్టారు. దీనివల్ల ఈ ఆరేళ్ళూ రైతులు, ఫెడరేషన్, ఈరెండు విభాగాలూ అనేక ఒడిదుడుకులను ఎదుర్కోక తప్పలేదు. ఉదాహరణకు చూస్తే, ఈ ఏడాది ఆగష్టు నెలదాకా రికార్డు స్థాయిలో టన్ను ముడి పామాయిల్ కి 23వేలకు పైగా ధర పలికింది. ఆ తరువాత సెప్టెంబర్ నాటికి ఇది రూ.16వేల చిల్లరకి పడిపోయింది. ఆనెలంతా అదే రేటు చెల్లించింది ఫెడరేషన్. కానీ మార్కెట్ పరిస్థితులు ప్రతికూలంగా మారాయి. క్రూడాయిల్ ధరలు విపరీతంగా పడిపోయాయి. రైతుకు చెల్లించిన ప్రైస్‌కి, క్రూడాయిల్ అమ్మకాలకు మధ్యన ధరల వ్యత్యాసం చాలా అధికమైంది. ఒక్క సెప్టెంబర్ మాసంలోనే ఫెడరేషన్‌కి రూ.14కోట్ల నష్టం వచ్చింది. ఆమాటకొస్తే ఈ ఆయిలియర్‌లో 12 మాసాల మీద రూ.33 కోట్ల నష్టం వాటిల్లింది. ఈ పర్యవసానాలతో సమాఖ్య అయోమయంలో పడింది. దీంతో ఎఫ్ఎఫ్‌బి ధరలను క్రూడాయిల్ అమ్మకాలకు ముందుగానే ప్రకటించడంవల్ల వస్తున్న ఈ అనర్థాలనుంచి తమను తాము కాపాడుకోవడానికి, ఇప్పుడు పాత పద్ధతినే ఆశ్రయించం అనివార్యమైంది. ఈ ప్రైస్ ఫార్ములా ఈనెల్లో అంటే నవంబర్ లో ఫ్యాక్టరీకి వచ్చిన ఎఫ్ఎఫ్‌బి, ధరలు వచ్చేనెల డిశెంబర్ లో ప్రకటిస్తారన్నమాట. దీనిప్రకారం ఏమంటే, రైతు ఫ్యాక్టరీకి సరఫరా చేసిన ముడి పామాయిల్ ధరల రేటుని ముందుగానే వెల్లడించే అవకాశం ఇకపై ఉండదు.

### మరి ఇప్పుడు రేట్లు ఎలా ఇస్తారు ?

ఉదాహరణకు నవంబర్ మాసంలోని పామాయిల్ గెలలకు పోయిన నెల అంటే అక్టోబర్ లో ఉన్న రేటులో 90శాతం అడ్వాన్సుగా చెల్లిస్తారు. తిరిగి ఈ నవంబర్ ముడి పామాయిల్ ఆడగా వచ్చిన క్రూడాయిల్‌ని అమ్మేశాక, వాటి లాభాలను బట్టి..,రైతుకు అదనంగా వెళితే ఎరియర్స్ ఇస్తారు, తగ్గితే ఆ తరుగుదలని కూడా తదుపరి పేమెంట్లలో తగ్గించేస్తారు. ఇది ప్రస్తుత పేమెంట్ల విధానం

### దీనివల్ల లాబాలేమిటి ?

ఈ విధానాన్ని కొందరు వ్యతిరేకిస్తున్నప్పటికీ, దీర్ఘకాలిక లాభాలుంటాయనే ఆలోచనలున్నాయి. ఎందుకంటే మన పొరుగున ఆంధ్రాలో ఇదే విధానముంది. అంటే రైతులకు ధరలను ముందుగా చెప్పరు. ఉత్పత్తుల మార్కెటింగ్ అయ్యాక వాటి లాభాలను బట్టి నిర్ణయిస్తారు. కానీ మొన్న అక్టోబర్ దాకా మన తెలంగాణా ఫ్యాక్టరీల్లో ధరలను ముందుగానే ప్రకటించిన కారణంగా, రేట్లు ముందే వెల్లడవటంమూలంగా, ఆంధ్రాలోని రేట్లకు, మనకు గరిష్ఠంగా ఒక్కోసారి రూ.2నుంచి 3 వేల దాకా తేడా ఉండటం, మనవద్దే ఇవి అధికం కావడంతో అశ్వారావుపేట, అప్పారావుపేట ఫ్యాక్టరీల పరిధికి ఆనుకుని ఉన్న ఆంధ్రాలోని (బోర్డర్స్ ఫార్మర్స్) పామాయిల్ రైతులంతా మన ఫ్యాక్టరీలకు ఎగబడటం, స్థానిక రైతులకు-వారికి మధ్యన తీవ్రస్థాయిలో ఘర్షణలు పెరగడం తెలిసిందే. పైగా విపరీతమైన రద్దీ పెరిగిపోయి ప్రాసెసింగ్ యూనిట్లవద్ద రోజులతరబడి అన్‌లోడింగ్ కాక తిప్పలు పడ్డారు. ఇప్పుడు ఈ రేట్లు ఆంధ్రాలోనూ మనవద్ద కూడా ఏదో ఓవందలోపు అటుఇటుగా తేడా ఉంటుంది. అందువల్ల అక్కడి రైతులు మనవద్ద అధిక రేట్లు పొందేందుకు అవకాశం లేక వాళ్ళు మనవైపు చూడరు. దీంతో తెలంగాణా భూభాగంలోని రైతులు సుఖపడతారన్నమాట.

### సెప్టెంబర్ ఎరియర్స్ ఇక రానట్లే :

ఇదిలా ఉంటే..,సెప్టెంబర్ నెల చివరిలో అంటే 29,30 తారీఖుల్లో రైతులు నరికిన గెలల..,అదే తేదీల్లో ఫ్యాక్టరీలు అన్‌లోడ్ చేసుకోలేకపోయిన విషయం తెలిసిందే. ఈ దిగుమతులన్నీ అక్టోబర్ 1 వ తేదీమీద నమోదయ్యాయి. దాదాపు 500 ట్రాక్టర్లు ఇలా ఆగిపోయినట్లు ఫెడరేషనే ప్రకటించింది. సెప్టెంబర్ మాసంలోనేమో టన్ను ముడి పామాయిల్ ధర రూ.16వేలకు పైగా ఉంటే, అక్టోబర్‌లో అది కాస్తా రూ.12999 గా తగ్గిపోయింది. దీంతో వాస్తవానికి సెప్టెంబర్‌లో గెలలు నరికిన వీళ్ళందరికీ అక్టోబర్ రేట్లు పొందాల్సివచ్చింది. దాదాపు 500 ట్రక్కుల్లోని గెలలకు ఈ నష్టం వచ్చిందని, దీని విలువ రూ.35లక్షలు ఉంటుందనేది ఓ అంచనా. ఐతే వీరి నష్టాన్ని దృష్టిలో ఉంచుకుని, కొందరు రైతు ప్రముఖులు, ఫెడరేషన్‌కి విజ్ఞప్తి చేశారు. ఎలాగైనా సెప్టెంబర్ నెల ధరకు ఈ బాధితులకు ఇప్పించాలని. బోర్డు మీటింగ్‌లో పెట్టి నిర్ణయం తీసుకుంటామని అధికారులు చెప్పారు కానీ, అసలిప్పుడు ఫార్ములానే మారిపోయింది. పైగా ఈ సెప్టెంబర్-అక్టోబర్ మాసాల్లో గానుగ ఆడిన క్రూడ్‌పామాయిల్‌ని అసలు ఫెడరేషన్ బయట అమ్మే పరిస్థితే లేదు. ధరలు గణనీయంగా పడిపోయాయికూడా. చుక్క విక్రయించకుండా ఫ్యాక్టరీ ట్యాంకర్లలోనే నిల్వచేసేసుకున్నారు. మరి ఇలాంటి పరిస్థితుల్లో ఇంక సెప్టెంబర్ మాసపు ఎరియర్స్ ఇచ్చే పరిస్థితి లేనేలేదు. ఈ సందర్భంగా ఫెడరేషన్ సంక్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని, బాధిత రైతులు సర్దుకుపోవాలనే సూచనలు కూడా సీనియర్ రైతులనుంచి వ్యక్తమవుతున్నాయి.

---

# ధాన్యం సేకరణ ప్రణాళిక సిద్ధం

(మొదటి పేజీ తరువాయి..)

దీనికి సంబంధించి వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రైతులు ఆరుగాలం శ్రమించి పండించుకున్న వరి ధాన్యమును ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరపై రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసుకుని డబ్బులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమచేయుటకు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా మరియు కనీస మద్దతు దరకంటే తక్కువగా విక్రయించి మోసపోకుండా ఉండేందుకు తమ దగ్గరలో గల ధాన్యము విక్రయ కేంద్రమునకు వెళ్లి తమ ధాన్యమును కనీస మద్దతు ధరపై విక్రయించాలనే ఉద్దేశ్యంతో భద్రాద్రికొత్తగూడెం జిల్లాకలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక నివేదిక తయారు చేసినట్లు తెలిపారు. ప్రస్తుత ఖరీఫ్ సీజన్ 2022 -23కు ప్రభుత్వం నిర్ణయించిన వరి ధాన్యము కనీస మద్దతు ధర ఏ గ్రేడ్ ధాన్యానికి రూ.2060, క్వింటాల్ ఒక్కింటికి, కామన్ (ముతక) రూ.2040 క్వింటాల్ ఒక్కింటికి, రైతులు తెచ్చే వరి ధాన్యము ప్రమాణాలకు లోబడి ఉన్న యెడల మద్దతు ధర లభించునని మట్టి, రాళ్ళు, పెల్లలు,చెత్త, తాలు మొదలైవని 1 శాతం, పక్వము కానీ పదార్థములు 1 శాతం, చెడిపోయిన, రంగు మారిన మొలకెత్తిన, పురుగుతిన్న ధాన్యము 5 శాతం, పూర్తిగా తయారు కానీ కుచించుకుపోయిన ధాన్యము 3 శాతం, కల్తీ తక్కువ రకములు 6 శాతం, తేమ 17 శాతం ఉండే వాటి ప్రమాణాలకు లోబడి ధరలభించునని, రైతులు ధాన్యము సేకరణ విధానం ప్రకారం కనీస మద్దతు ధర లభించాలంటే ధాన్యాన్ని బాగా అరబెట్టి చెత్త, తాలు, పొల్లు, మట్టి లేకుండా శుభ్రపరిచి ఏదైనా మీ దగ్గరలోని కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవచ్చునని తెలియజేశారు. ధాన్యము సేకరణ విధానములో వివిధ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారని, వివరాలకు జిల్లా కలెక్టర్ (పౌరసరఫరాలు) :- జిల్లాలో ఆరుగాలం శ్రమించి పండించుకున్న ధాన్యమును రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసి రైతులకు వారి బ్యాంకు ఖాతాలలో నేరుగా డబ్బులు వేసి మిల్లర్ల వద్ద నుండి కస్టమ్ మిల్లింగ్ రైస్ పూర్తిగా వచ్చు వరకు ఇట్టి ప్రక్రియలో గల అందరి అదికారులకు ఎప్పటికప్పుడు ఆదేశాల జారీ చేస్తారని, జిల్లా ఎస్పీ భద్రాద్రికొత్తగూడెం జిల్లా రెండు సమీప రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌లకు చేరువలో ఉన్నందుకు పక్క రాష్ట్రాల సరిహద్దుల నుండి మన జిల్లాకు దాన్యము వచ్చే అవకాశం ఉన్నందున వారి యొక్క పోలీసు అదికారులకు, వ్యవసాయ శాఖ అదికారుల సమన్వయంతో పక్క రాష్ట్రముల నుండి ధాన్యము జిల్లాలో ప్రవేశించకుండా జిల్లా సరిహద్దులలో చెక్‌పోస్టులను ఏర్పాటుకు చర్యలు తీసుకొనబడతాయి. జిల్లా పౌర సరఫరాల అదికారి సదరు అధికారి ప్రభుత్వ ఆదేశాల మేరకు మరియు కలెక్టర్ (పౌరసరఫరాలు) ఆదేశాల మేరకు సూచనల మేరకు జిల్లాల గల సంబంధిత జిల్లా అధికారులను సమన్వయ పరిచి ధాన్యకు సేకరణ కేంద్రంలో రైతుల వద్ద నుండి కనీస మద్దతు ధరపై ధాన్యము కొనుగోలు ప్రక్రియను, అలాగే కొనుగోలు చేసిన ధాన్యమును, ధాన్యము మిల్లులకు ఎప్పటికప్పుడు చేర్చుటకు ఆదేశిస్తారు. మేనేజర్ జిల్లా పౌరసరఫరాల సంస్థ :-సదరు అధికారి ధాన్యము ట్రాన్స్‌ఫోర్ట్ అధికారులను నియమించుటకు గాను కలెక్టర్ (పౌరసరఫరాలు) ఆదేశాల మేరకు పనిచేస్తారు. అలాగే ప్రతి ధాన్యము కొనుగోలు కేంద్రంకు కావాల్సిన ఖాళీ గోనె సంచులను సరఫరా చేస్తారు. ధాన్యము కాంట్రాక్టర్ ద్వారా రోజుల వారీగా కేంద్రముల వద్ద నుండి ధాన్యము మిల్లులకు ధాన్యము లోడులను పంపిస్తారు. రైతులకు సంబంధించి వారు విక్రయించిన ధాన్యము తాలూకు నగదును నేరుగా వారి వారి బ్యాంకు ఖాతాలకు జమచేశారు. జిల్లా వ్యవసాయాధికారి :- సదరు అధికారి జిల్లాలోని రైతు సమన్వయ కమిటీలు / వ్యవసాయ శాఖ అధికారుల సహాయంతో రైతులకు తాము పండించిన ధాన్యమును కొనుగోలు కేంద్రమునకు వచ్చుటకు మునుపే రైతులు తాము పండించిన ధాన్యము ఆరబెట్టి, చెత్త, తాళ్ళు, పొల్లు, మట్టి లేకుండా శుభ్రపరిచి తీసుకుస్తారు. నాణ్యతా ప్రమాణాలను పాటించాలి. మండలాల వారీగా, గ్రామాల వారీగా ధాన్యము సాగు, ధాన్యములోని వివిధ రకముల వివరాలను తెలియజేస్తారు. సదరు అధికారి ఆదీనంలో గల ఏవో, ఏఈవోలు సంబంధిత ధాన్యము కొనుగోలు కేంద్రములలో ధాన్యము నిర్ధిష్ట ప్రమాణములలో లోబడి ఉన్నవాటినే ధాన్యము కొనుగోలు కేంద్రంమునకకు అనుమతించెదరు. సదరు అధికారులు, తహసిల్దార్ కలిసి ధాన్యం కేంద్రమునకు ధాన్యమును తేదీల వారిగా తెచ్చుటకు ఒక్కొక్కరికి ఒక తేదీని ఖరారు చేస్తారు. ధాన్యము కొనుగోలు సరళతరం చేయుటకు రైతుల యొక్క పొలమునకు సంబంధించిన వివరాలను (ఓపీఎంఎస్)లోని వెబ్‌లాండ్ ఆప్షన్‌లో నమోదు చేయునట్లు చూస్తారు. అదేవిధంగా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా చేయుటకు, పక్క రాష్ట్రం నుండి ధాన్యము దిగుమతి జరగకుండా నిరోధించుటకు, పట్టాదార్ పాస్ పస్తములు లేని కౌలు రైతులు, అటవీ భూములు సాగుచేసుకుంటున్న (గిరిజనులు), వారసత్వముగా (తండ్రి చనిపోగా) వారి వారుసులు మొదలైన వారు 50 క్వింటాళ్ళు వరకు ధాన్యమును రైతు సమన్వయ సమితి వారు సిఫారసు మేరకు వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈవో) సర్టిఫికేట్‌ను పొంది మాత్రమే కొనుగోలు కేంద్రమునకు తీసుకురావాల్సి ఉంటుందని, 50 క్వింటాళ్ళు దాటి తీసుకుని రావాలెనంటే జిల్లా వ్యవసాయ శాఖ అదికారి సర్టిఫికేట్‌ను పొంది కొనుగోలు కేంద్రంలో సమర్పించాల్సి ఉంటుంది. జిల్లా వ్యవసాయ శాఖ అదికారి పోలీసు అధికారుల సమన్వయంతో పక్క రాష్ట్రాల నుండి దాన్యము మన జిల్లాకు రాకుండా తగిన రక్షణ చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. జిల్లా మార్కెటింగ్ ఆఫీసర్ :- సదరు అధికారి ప్రతి ధాన్యము కొనుగోలు కేంద్రములో ధాన్యము శుభ్రపరుచు యంత్రము, తేమ శాతం కొలిచే యంత్రము మరియు తూకము కోసం ఖాంట, టార్పోలిన్‌లు, విన్నోయింగ్ మెషిన్‌లు, ప్రతి ధాన్యము కొనుగోలు కేంద్రములో ఉండునట్లు చూసుకుంటారు. జిల్లా తునికలు కొలతల శాఖ అదికారి :- ప్రతి ధాన్యము కొనుగోలు కేంద్రములో వేయింగ్ స్కేల్ తదితర పరాకరాలు సరిగా పనిచేయుచున్నది లేనిది తనిఖీ చేస్తారు. పైన తెలిపిన అదికారులు వారికి సంబందించిన డివిజన్/మండలంనకు సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రము నిర్వహకులకు సలహాలు, సూచనలు చేయుచు అట్టి కేంద్రములను వేక్షణ జరుపుతూ ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. రైతులు అందరూ ఒకే రోజు ధాన్యం తీసుకురాకుండా ఏవోఏఈవో, ఎంఆర్‌వో, విఆర్‌ఏలకు ఒక ప్రణాళిక తయారు చేసి రోజువారీగా రైతులు వారికి కేటాయించిన తేదీన నాడు మాత్రమే ధాన్యమును కోనుగోలు కేంద్రమునకు తీసుకుని వచ్చేలా సూచనలు చేయాలన్నారు. సదరు అధికారులు వారికి సంబంధించిన ధాన్యము కొనుగోలు కేంద్రముల వద్ద ధాన్యము కొనుగోలు వివరములను ఎప్పటికప్పుడు (ఓపీఎంఎస్)లో నమోదు అవునట్లు చూడాలని అన్నారు. సదరు అధికారులు వారికి కేటాయించిన ధాన్యము కొనుగోలు కేంద్రములను తనిఖీ చేయాల్సిందిగా ఆదేశించారు.

అదేవిధంగా రైస్‌మిల్లర్లందరూ జిల్లా మేనేజర్ (పౌరసరఫరాల సంస్థ) వారి వద్ద తప్పనిసరిగా అగ్రిమెంట్ చేయించుకోవాలని, ప్రతి రైస్ మిల్లర్ తప్పనిసరిగా ఫాం ఏ-2 రిజిష్టర్‌ను నిర్వహించాలని, అట్టి రిజిష్టర్ యందు సిఎంఆర్ ధాన్యమునకు సంబంధించి వివరములు, ధాన్యం కొనుగోలు, దాన్యము ఆడించిన వివరములు, సిఎంఆర్ డెలివరీకి సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేయాలని రైస్‌మిల్లలకు దిశానిర్దేశ్యం చేశారు. రైస్ మిల్లర్ల ప్రెసిడెంట్ తమ జిల్లాకు సంబంధించిన రైస్ మిల్లర్‌లందరూ ఏ విధమైన ఆలస్యము చేయకుండా తగిన సమయంలో సకాలంలో ధాన్యము దిగుమతి అయ్యే విదంగా చూడాలని, ప్రతి రైస్ మిల్లర్ వారి మిల్లు వద్దకు వచ్చిన సిఎంఆర్ ధాన్యమును తక్కువ తూకము ఉన్నను మరియు తేమ శాతం ఎక్కువ ఉన్నా నాన్ ఎఫ్ఏక్యూ (సరైన సగటు నాణ్యత) ధాన్యము ఉన్నచో అట్టి విషయమును సంబంధిత కొనుగోలు కేంద్రములకు మరియు జిల్లా మేనేజర్ (పౌరసరఫరాలు సంస్థ) వారికి తెలియపరిచి తగు నివారణ చర్యలు తీసుకోవాలని అన్నారు. సిఎంఆర్ ధాన్యమును జిల్లా మేనేజర్ (పౌరసరఫరాలు సంస్థ) కేటాయించిన గోడౌన్‌లలో మాత్రమే దిగుమతి చేయాలని, ప్రతి రైస్ మిల్లర్ తాము దిగుమతి చేసుకున్న సిఎంఆర్ ధాన్యము మరియు డెలివరీ చేసిన ధాన్యం వివరములను ప్రతిరోజు (ఓపీఎంఎస్)లో నమోదు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ధాన్యము ట్రాన్స్‌ఫోర్ట్ కాంట్రాక్టర్‌లకు పలు సూచనలు చేశారు. జిల్లా సరఫరాల అధికారి ఆదేశాలకు లోబడి వారు కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యమును సరఫరా చేయాలని, ధాన్యము సేకరణ కేంద్రములు పీపీసీ వద్ద మాత్రమే ధాన్యము చేయాలని, దళారుల వద్ద లేదా రైతుల కళ్ళముల వద్ద లోడింగ్ చేయుట చట్ట విరుద్ధమని కొనుగోలు కేంద్రము ఇంచార్జ్ వారిచే ధాన్యము నిల్వల వివరములను సేకరించి వారికి కావాల్సిన లారీలను పంపాలని, ఇతర ఏ విధమైన చట్ట విరుద్ధ పనులు చేసినా వారిపై కఠిన చర్యలు తీసుకోవబడతాయని హెచ్చరించారు. ధాన్యము సేకరణ నిమిత్తం ప్రత్యేకంగా ఒక కమిటీని నియమించడం జరిగిందని, ఈ కమిటీలలో జిల్లా కలెక్టర్ (పౌరసరఫరాలు), సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు, జిల్లా పౌర సరఫరాల అదికారి, జిల్లా పౌర సరఫరాల మేనేజర్, జిల్లా వ్యవసాయ శాఖ అదికారి, జిల్లా మార్కెటింగ్ అధికారి, ధాన్యము సేకరణ ఏజెన్సీలు, జిల్లా రవాణా అధికారి, జిల్లా లేబర్ ఆఫీసర్, అసిస్టెంట్ మేనేజర్ ఎఫ్‌సీఐ, ప్రెసిడెంట్ రైస్ మిల్లర్, ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్ నిరంతరము పీపీసీల వద్ద రైతుల వద్ద నుండి ధాన్యము కొనుగోలు, రవాణా, సంబంధించిన మిల్లుకు చేరే వరకు మరియు రైతులు వారు అమ్మిన ధాన్యమునకు డబ్బులు పొందేవరకు పర్యవేక్షణ జరుపుతారని తెలియజేశారు. ఇతర రాష్ట్రాల నుండి ఈ జిల్లాకు అక్రమంగా ధాన్యము రవాణా కాకుండా జిల్లాలో ప్రత్యేకంగా చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, బూర్గంపహాడ్, చర్ల, భద్రాచలం, అశ్వారావుపేట, దమ్మపేట, దుమ్ముగూడెం వద్ద ఈ చెక్‌పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.



# అమరవీరుల త్యాగాల స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగిద్దాం : పోటు

*గుండాల, నవంబరు 1 ప్రభాతవార్త :*
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలపై అవలంభిస్తున్న వైఖరిపై అలుపెరుగని పోరాటాలుచేసి అమరులైన వారి త్యాగాల స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగిస్తామని సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లెందు మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నర్సయ్య, రాష్ట్ర నాయకులు రాయల చెంద్రశేఖర్‌లు అన్నారు. ప్రజాపందా కొత్తగూడెం డివిజన్ కమిటి ఆధ్వర్యంలో అమరవీరుల భారీ బహిరంగసభను మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ముందుగా ప్రధాన రహదారుల గుండా అరుణోదయ కళాకారుల ఆట-పాటలతో బాటన్న స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ఘణంగా నివాళ్ళు అర్పించారు. అనంతరం బహిరంగసభను ఉద్దేశించి వారు మాట్లాడుతూ దేశంలో బిజేపి, రాష్ట్రంలో టిఆర్‌యస్ ప్రభుత్వాలు పేదప్రజలపై మోయలేని భారాలు వేస్తూ పీల్చిపిప్పి చేస్తున్నాయని ఆరోపించారు. ప్రజా సమస్యలపై



నిరంతరం వర్గ పోరాటాలు నిర్మిస్తూ ప్రతీ ఒక్కరూ ఉద్యమించాలని పిలుపునిచ్చారు. భూమి, భుక్తి, పేద ప్రజల విముక్తి కోసం కొనసాగిన ప్రజా ఉద్యమంలో అనేక మంది తమ ప్రాణాలు అర్పించారని ఆవేదన వ్యక్తం చేసారు. రాజ్యంచేసిన కుట్రలో ఎన్‌కౌంటర్ రూపంలో కొంతమంది మరణించగా, అనారోగ్యంతో మరికొంతమంది అమరులయ్యారని రామనర్సయ్య, దొరన్న, ఎల్లన్న, బాటన్న, లింగన్న, ముక్తార్‌పాష, మురళి, సురేశ్ కాచనపల్లి, ముస్మి అమరవీరుల త్యాగాలు వృధాకాకూడదని జనత ప్రజాస్వామికవిప్లవం కోసం తమ నిండు ప్రాణాలు అర్పించారని కొనియాడారు. ఎన్ని నిర్బంధాలు ఎదురైనా ప్రజా ఉద్యమంలో ప్రజాపందా ఎల్లప్పుడూ



ముందుంటుందని వెనుకడుగు వేసే ప్రసక్తేలేదన్నారు. ప్రతీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషిచేయాలని ప్రజలతో మమేకమై పనిచేయాలని అన్నారు. ఏజెన్సీలో సాగు చేసుకుంటున్న పోడుభూముల సర్వేచేసి ప్రతీ ఒక్కరికి పట్టాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ సభకు ఎస్‌డిఎల్‌సి మండల కార్యదర్శి ఈసం శంకరన్న అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో కిచ్చెల రంగారెడ్డి, పాయం చిన్న చెంద్రన్న, జాటోత్ కృష్ణ, నాయిని రాజు, మాచర్ల సత్యం, బొర్ర వెంకన్న, డి ప్రసాద్, బోసు, కొమరం శాంతయ్య, వాంకుడోత్ అజయ్, కుమార్, బిచ్చ, పృద్వి, యాకూబ్‌షావళి, చారి, తెల్లం రాజు, మంగయ్య, జగన్, కృష్ణ పాల్గొన్నారు.

# రాహల్ జోడో యాత్రలో కదంతొక్కిన కాంగ్రెస్

### -మద్దతు పలికిన పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు..

*మణుగూరు రూరల్, ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రం హైద్రాబాద్‌లో రాహుల్ గా ఒధీ జోడోయాత్ర సాగుతున్న తరుణంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గంలోని పలు మండలాల నుండి మంగళవారం హైద్రాబాద్ తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,అభిమానులు పాదయాత్రలో జెండాలు చేతబూని నినాదాలు చేస్తూ హుషా రుగా రాహుల్‌గాంధీతో కలిసి ఉత్సాహంగా జోడోయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నియోజక వర్గ యువనేత బట్టా విజయ్ గాంధీ మాట్లాడుతూ.. భారతదేశ సమైక్యత-జాతి ఐక్యతకై కాంగ్రెస్ పార్టీ రథసారధి అగ్రనాయకులు



రాహులగాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర కాంగ్రెస్ నేతల్లోనూ,ఇట్లు పార్టీ శ్రేణుల్లోను జోష్ కనిపిస్తోందన్నారు. రాహులగాందీ జోడోయాత్ర తాము మళ్లీ అధికారంలోకి వస్తామన్న భరోసా కల్పిస్తున్నా రన్నారు. స్వచ్ఛంధంగా పినపాక నియోజకవర్గం నుండి కదలి వచ్చి యాత్రకు మద్దతు తెలుపుతున్నామన్నారు. ఈ పాదయాత్రలో నియోజకవరగ ం నుండి ముత్తయ్య,జనపాటి వేణు,రాములు, షకిల్,భద్రయ్య, శ్రీను,సత్యనారాయణ, వీరాంజనే యులు మహిళా నాయకురాళ్ళు-పలు మండలాల స్పంచులు,సోషల్ మీడియా సభ్యులు, విజయ్‌గాంధీ, యువసైన్యం పాల్గొన్నారు.

## సంత వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించాలి



*మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్1:*
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీ సంత వద్ద పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కోరుతూ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం(టీబీజీకేఎస్) ఏరియా బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు ఆధ్వర్యంలో మంగళవారం ఏరియా జీఎం జి.వెంకటేశ్వరరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ రావూఫ్, వీరభద్రయ్య, కాపా శివాజీ, సీహెచ్ వెంకటేశ్వరరెడ్డి, వర్మ, బానోత్ కృష్ణ, సీహెచ్ అశోక్, నాగెల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్1: మండలంలోని 11 కేవీ రామానుజరవం ఫీడర్ లైన్ మరమ్మతుల దృష్ట్యా విద్యుత్ సరఫరా బుధవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిలిపివేయబడుతుందని మణుగూరు విద్యుత్ శాఖ ఏఈ వేణుగోపాల్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మరమ్మతుల దృష్ట్యా తిర్లాపురం, రామానుజవరం, కొండాయిగూడెం, చిక్కుడుగుంట, సాంబాయిగూడెం, దమ్మక్కపేట, పగిడేరు, గొల్లకొత్తూరు, బుగ్గ, ఖమ్మంతోగు, కొడిశలకుంట గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని కావున విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

## గొత్తికోయల కుటుంబాలకు దుస్తులు పంపిణీ



*అశ్వాపురం,నవంబర్01,ప్రభాతవార్త.*
దానధర్మ ట్రస్ట్ నిర్వాహకులు గంట రాధ ఆధ్వర్యంలో మంగళవారం అమ్మగారిపల్లి పంచాయితీలోని రాంనగర్‌లో నివాసంవుంటున్న నిరుపేద చత్తీస్‌ఘడ్ వలసగొత్తికోయల 50కుటుంబాలకు దుస్తులు పంపిణీచేశారు. బట్ట మల్లయ్యగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ,ఆశావర్కర్ రమాదేవి వలసగిరిజనుల దీన పరిస్థితిని దానధర్మ ట్రస్ట్ నిర్వాహకులకు వివరించగా, స్పందించి దుస్తులు పంపిణీ చేశారు.

## అమరవీరులకు ఘన నివాళులు

*కామేపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*
న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ పిలుపులో అమరవీరుల వారోత్సవాలను పురస్కరించుకొని కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో మంగళవారం గ్రూప్ మీటింగ్ నిర్వహించారు.ఖమ్మం డివిజన్ కార్యదర్శి కోలా సురేష్ మాట్లాడుతూ భూమి, భుక్తి, ముక్తి కోసం దేశంలో అనేక మంది పోరాడి అమరులైయ్యారన్నారు.వర్గ రహిత సమాజం నెలకొల్పడమే లక్ష్యంగా నర్సల్బరీ పోరాట స్ఫూర్తితో గోదావరి లోయ రైతాంగ పోరాటంలో ప్రాణాలు కోల్పోయారన్నారు.అమరవీరులకు ఈ సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సమావేశంలో సిరిపురపు సూర్యం,కోలా దర్గయ్య,కోలా అప్పారావు,గుండ్ల రమేష్,భాస్కర్, మల్లయ్య,భద్రం, పుల్లయ్య,రాములు తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## పోలీసు ఉద్యోగాల నియామకం కోసం శిక్షణ

*ఇల్లెందు, ప్రభాతవార్త :*
పోలీసు ఉద్యోగాల నియామకం కోసం శారీరక దారుఢ్య శిక్షణ సింగరేణి ఆధ్వర్యంలో ఇవ్వనున్నట్లు ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఇటీవల నిర్వహించిన సబ్ ఇన్స్‌స్పెక్టర్, కానిస్టేబుల్ విభాగంలో అర్హత సాధించిన అభ్యర్థులకు సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శారీరక దారుఢ్య శిక్షణ ఈనెల మూడో తేదీన ఉదయం తొమ్మిదన్నర గంటలకు రన్స్ అండ్ గోల్ఫ్ స్టేడియం 24 ఏరియాలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సింగరేణి ఉద్యోగుల, మాజీ ఉద్యోగుల, స్థానిక భూ నిర్వాసిత, పరిసర ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు పోలీసు నియామక ఉద్యోగాలు సాధించడానికి శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మొత్తం 130 దరఖాస్తులు వచ్చాయని అర్హులందరికీ శిక్షణ ఇస్తామని తెలిపారు.

## రేషన్ బియ్యం స్వాధీనం



*అశ్వాపురం,నవంబర్01,ప్రభాతవార్త.*
మ ండలపరిధిలోని మల్లెలమడుగులో లింగాల శివ ఇంట్లో అక్రమంగా నిల్వవుంచిన 8క్వింటాళ్ళ రేషన్ బియ్యాన్ని మంగళవారం తహశీల్దార్ వి సురేష్‌కుమార్ స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమాలకు పాల్పడితే ఎంతటివారినైనా ఉపేక్షించేది లేదన్నారు.ఈ దాడిలో ఆర్ఐ నాగమణి,టీఆర్ఏలు వెంకటేశ్వర్లు,ప్రదీప్,రేషన్ డీలర్ కమటం అంజయ్య పాల్గొన్నారు.

## రూ.33 లక్షల విలువైన గంజాయి పట్టివేత



*పాల్వంచ క్రైం, నవంబర్ 1 - ప్రభాతవార్త:*
అక్రమంగా తరలిస్తున్న రూ.33 లక్షల విలువైన గంజాయిని పాల్వంచ రూరల్ పోలీసులు మంగళవారం స్వాధీనం చేసుకున్నారు. పాల్వంచ రూరల్ ఎస్సై శ్రీనివాస్ చెప్పిన వివరాలిలా ఉన్నాయి... విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని సోములగూడెం క్రాస్‌రోడ్ వద్ద కాపుకాసి గంజాయి తరలిస్తున్న వాహనాన్ని అదుపులోకి తీసుకు న్నారు. వాహనంలో ఉనన ఐదుగురు స్మగ్లర్లు ఇద్దరు పరారయ్యారు. వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 85 ప్యాకెట్ల ఎండు గంజాయి 168 కేజీలు బయటపడింది. వాహనాన్ని, గంజాయిని, నిందితులను పోలీస్ స్టేషన్‌కు తరలించి విచారించగా, ముగ్గురు నేరస్తులు గంజాయిని మోతుగూడెంలో కొనుగోలు చేసి వైరా తరలిస్తున్నట్లుగా ఒప్పుకున్నారు. ఖమ్మం వికలాంగుల కాలనీకి చెందిన తెల్లబోయిన ఉమేష్, రెబ్బవరంకు చెందిన షేక్ అస్లాం, మరో మైనర్ ముగ్గురు కలిసి గంజాయిని తరలిస్తు న్నట్లు చెప్పారు. వచ్చే కమీషన్‌కు కక్కుర్తి పడి గంజాయి సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. వీటి విలువ రూ.33 లక్షలు ఉంటుందని పోలీసులు చెప్పారు. అరెస్టు అయిన వారిని ఖమ్మంలోని జువైనల్ హోంకు మైనర్‌ను తరలించామని, మరో ఇద్దరిని కోర్టులో హాజరుపర్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో సీఐ నాగరాజు, రూరల్ ఎస్సై శ్రీనివాస్, పాల్గొన్నారు.

### కాంట్రాక్టు కార్మికుల పెనాల్టీ సర్క్యులర్ ఉపసంహరించుకోవాలి

**మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్1:** సింగరేణి కాంట్రాక్టు కార్మికుల పెనాల్టీ సర్క్యులర్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఐఎఫ్‌టీయూ మంగళవారం ఏరియా ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేసింది. ఈ కార్యక్రమంలో గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్ పాషా, ఎం.నాగేశ్వర్‌రావు, మంగీలాల్, పెనుగొండ నాగార్జున, ఎం.సంతోష్, రామకృష్ణ, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవం

**ములకలపల్లి, అక్టోబర్ 31 ప్రభాతవార్త :** భారత కార్మిక వర్గ శ్రేయస్సు కోసం ఏఐటీయూసీ కార్మిక సంఘము 1920 అక్టోబర్ 31న ఆవిర్భావం చెంది 103ఏళ్ళు కల్గిన ఏకైక ఘనమైన పోరాటాల చరిత్ర ఏఐటీయూసీ దక్కిందని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నరాటి ప్రసాద్ అన్నారు. ములకలపల్లి, రాజుపేట, పూసుగూడెం, జగన్నాథపురంలో జరిగిన వేడుకల్లో జెండా ఆవిష్కరించి మాట్లాడుతూ...కార్మికవర్గ అభివృద్ధి కోసం అనేక చట్టాలు 44 లేబర్ కోడ్‌లు సాధించి, కార్మిక ఉద్యోగ కుటుంబాల్లో వెలుగులు నింపిన చరిత్ర ఏఐటీయూసీకి ఉందని లాలలజపతిరాయ్, జవహార్‌లాల్ నెహ్రు, వీవీ గిరి, ఇంద్రజిత్ గుప్త లాంటి ఉద్దంతులు ఏఐటీయూసీకి నాయకులుగా ఉన్నారని అన్నారు. పోరాటాల ద్వారా పరిశ్రమలు, బ్యాంక్స్ , జాతీయ కరణ చెయ్యగా 70ఏళ్ళు కాపాడిన ప్రభుత్వరంగ సంస్థలు మొత్తం మోడీ ప్రభుత్వం ప్రైవేట్ పెట్టుబడి దారులకు అమ్మకాలు చేస్తున్నరని విమర్శలు చేశారు.




# తహసిల్దార్ కార్యాలయం ముందు పోడు రైతుల ఆందోళన

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మండల పరిధిలో గల బుడ్డగూడెం గ్రామంలో గల గిరిజనుల భూములు లాక్కునేందుకు అటవీశాఖ అధికారులు కంకణం కట్టుకున్నారని పోడు రైతులు ఆరోపించారు. సోమవారం ఉదయం మాకు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా హక్కుల నిర్ధారణ కూడా జరపకుండా మేము సేద్యం చేస్తున్న భూములలోకి వచ్చి మహిళలు అని కూడా చూడకుండా విచక్షణారహితంగా అటవీశాఖ అధికారులు కొట్టారని, అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని మా భూములకు సాగు చేసుకునేందుకు తమకు పట్ట హక్కు పత్రాలు ఇప్పించాలని మంగళవారం తహసిల్దార్ కార్యాలయం ఎదుట పోడు రైతులు, మహిళలు నిరసన వ్యక్తం చేసారు. తక్షణమే స్పందించిన స్థానిక తహసీల్దార్ భగవాన్‌రెడ్డి 2005 కంటే ముందు నుండి ఇప్పటి వరకు సాగులో ఉన్న



అర్హులైన అందరికీ సర్వే చేయించి ఆర్‌ఓ ఎఫ్ ఆర్ పట్టాలు ఇప్పించుటకు తగు చర్యలు తీసుకుంటామని, అంతేకానీ కొత్తగా ఎవరు పోడు నరకడం కానీ, ప్లాంటేషన్ ధ్వంసం చేయడం గాని చేయరాదని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సేన జిల్లా కన్వీనర్ ఉకే రవి, సీపీఎం మండల అధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, మీడియం పుల్లయ్య, సొడే రాజు, మీడియం శ్రీను, సొడే వీరభద్రం, కృష్ణ, కాంచన, మడకం రాజారావు, పలువురు ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఎలక్ట్రీషియన్ లేబర్ కార్డు కలిగి ఉండాలి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మండలంలోని ప్రతి ఎలక్ట్రీషియన్ సభ్యులు లేబర్ కార్డును కలిగి ఉండాలని తెలంగాణ ప్రైవేటు ఎలక్ట్రికల్ టెక్నీషియన్ ఫెడరేషన్ మండల గౌరవ అధ్యక్షులు పుట్టా శ్రీరామమూర్తి ప్రైవేటు ఎలక్ట్రీషియన్‌లకు తెలిపారు. ఈ సంఘ సమావేశం దుమ్ముగూడెం మండలంలోని ములకపాడు బంగ్లా వద్ద మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా మండల అద్యక్షులు రాయపూడి సూరిబాబు మాట్లాడుతూ .. ప్రతి ఎలక్ట్రీషియన్ సభ్యులు యూనియన్ నియమ, నిబంధనలకు కట్టుబడి ఉండాలని, ప్రతి ఒక్కడు సభ్యత్వం కలిగి ఉండాలని, విధి నిర్వహణ పట్ల జాగ్రత్తలు వహించాలని ఆయన తెలిపారు. ఆ సంఘం ఉపాధ్యక్షులు జిలపాటి రాజు,రాము, వరప్రసాదరావు, నరేందర్, ప్రభాకర్, రాంబాబు, అబ్బులు, పాల్గొన్నారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డి దాడి హేయమైన చర్య

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మునుగోడు అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా పలివెల గ్రామంలో ప్రచారం చేస్తున్న రాష్ట్ర రైతుబందు సమితి అద్యక్షులు పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ కుసుమ జగదీష్‌లపై బిజేపీ గుండాలు చేసిన దాడి హేయమైన చర్య అని దుమ్ముగూడెం మండల రైతుబంధు సమితి అధ్యక్షులు బత్తుల శోభన్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో బిజేపీ శ్రేణులు అలజడులు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, దాడులు చేసి ఎన్నికల్లో గెలవాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. బిజేపీ గుండాలు ఎన్ని దాడులు చేసినా ప్రజల ఆలోచనలను పక్కదారి పట్టించేందుకు ప్రయత్నించిన మునుగోడు ప్రజలు కేసిఆర్ పక్షానే ఉంటారని, మునుగోడులో బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయమని ఆయన అన్నారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మ వారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా అమ్మవారిని నూతన పట్టు వస్త్రాలతో అలంకరించి పూజలు నిర్వహిం చారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అదిక సంఖ్యలో పాల్గొని అమ్మ వారిని దర్శించు కుని తీర్ధప్రసాదాలు స్వీకరిం చారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో దేవస్థానం తరుపున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అద్యక్షులు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు ,గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

## రేపు ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాలలో ఉచిత వైద్యశిభిరం

చర్ల, ప్రభాతవార్త :

చర్ల మండలం లక్ష్మీకాలనీలో గల ఉంజుపల్లి ఆశ్రమ పాఠశాలలో గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఐటిడిఏ భద్రాచలం సహకారంతో ప్రత్యేక ఉచిత వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు చర్ల వైద్యాధికారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరానికి ఎంతో అనుభవం కలిగిన స్త్రీల వైద్యనిపుణులు, పిల్లల వైద్యనిపుణులు, కంటి వైద్యనిపుణులు చెవి, ముక్కు, గొంతు వైద్యనిపుణులు, సాధారణ వైద్యనిపుణులు, కీళ్ళ, ఎముకల నిపుణులు పాల్గొంటారని, అదేవిధంగా అవసరమైన గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ కూడా చేయబడునని, అన్ని రకాల రక్తపరీక్షలు కూడా చేయబడునని తెలియజేశారు. ఈ వైద్యశిభిరానికి వచ్చిన వారందరిని పరీక్షించి, అవసరాన్ని బట్టి ఉచితంగా మందులు ఇవ్వబడునని, కావున ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## మండలంలోని ఆర్ఎంపీ క్లినిక్ వైద్యాధికారుల ఆకస్మిక తనిఖీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

బూర్గంపహాడ్ మండల పరిధిలో గల లక్ష్మీపురం గ్రామంలో గల శ్రీదుర్గసంతోష్ క్లినిక్ ఆర్ఎంపీ లక్ష్మీనారాయణ క్లీనిక్‌పై స్థానికులు ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుండి అధికంగా డబ్బులు వసూళ్ళ, అర్హతకు మించి వైద్యం చేస్తున్నారనే ఫిర్యాదు మేరకు మంగళవారం డిఎం అండ్ హెచ్‌వో ఆదేశానుసారం జిల్లా నుండి డివై.డెమో ఫిరోజ్, హెచ్ఈ విజయ్‌కుమార్, స్థానిక వైద్యాదికారి డా.పీ.స్పందన, హెచ్ఈవో రవిలో కలిసి ఆర్ఎంపీ క్లినిక్‌ను సందర్శించగా పరిశీలనలో చాలా ప్రమాదకరమైన స్థాయిలో అర్హతకు మించి వైద్యం, అధికమొత్తంలో యాంటిబయోటిక్, డక్లోఫినక్ ఇంజక్షన్, ప్రాణాంతకమైన అత్యవసర కేసులు, పాయిజన్ కేసులు, యాక్సిడెంట్ కేసులు చేస్తున్నట్లు గుర్తించడం జరిగిందని అన్నారు. వాడినటువంటి ఇంజక్షన్‌లను సరైన పద్దతిలో వాడకపోవడం (బిడబ్ల్యూఎం) లాంటి పద్దతులు పాటించకపోవడం జరిగిందని, ఇట్టి విషయాలను అన్ని పరిశీలించడం జరిగిందిన తెలిపారు. పై విషయాలన్ని డిఎం అండ్ హెచ్‌వోకు సమర్పించడం జరుగుతుందని, కావున ఆర్ఎంపీలు అందరూ కూడా ఫస్ట్ ఎయిడ్ మాత్రమే చేయాల్సిందిగా సూచించారు.



## తెరాస నేతలపై బిజేపీ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

-చర్ల మండల తెరాస ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌యాదవ్

చర్ల, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర సమితి నేతలపై బీజేపీ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ పార్టీ చర్ల మండల ప్రధాన కార్యదర్శి నక్కినబోయిన శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మునుగోడు ఉప ఎన్నికల సందర్భంగా మంగళవారం పలివెల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్నటువంటి ములుగు జిల్లా పరిషత్ చైర్మన్ బి.కుసుమ జగదీష్‌తో పాటు ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై బిజేపీ గుండాలు భౌతిక దాడులకు పాల్పడడం సిగ్గుచేటని అన్నారు. ఉప ఎన్నిక సందర్భంగా మునుగోడు ప్రజలను ఎన్ని ప్రలోభాలకు గురిచేసినా బిజేపీ ఓటమి తధ్యమని గ్రహించి తెరాస నేతలపై భౌతిక దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా బంగారు తెలంగాణ కోసం ముఖ్యమంత్రి కేసిఆర్ అడుగు జాడల్లో నడుస్తూ ప్రతి ఒక్క తెరాస కార్యకర్త చిరుత పులిలా గర్జిస్తారే తప్ప మీ తాటాకు చప్పుళ్ళకు భయపడేది లేదని హెచ్చరించారు.

## జోడో యాత్రలో పాల్గొని మద్దతు పలికిన నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

భారతదేశ సమైక్యత జాతి ఐక్యతకై కాంగ్రెస్ పార్టీ రధసారది, అగ్రనాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు నియోజకవర్గ నాయకులు బట్టా విజయ గాంధీ నేతృత్వంలో మంగళవారం మద్దతుగా పాల్గొన్నారు. తెలంగాణలోని శంషాబాద్-ఓల్డ్ సిటీ ప్రాంతపరిధిలో సాగుతున్న నేపధ్యంలో పాదయాత్రలో పాల్గొని మద్దతు ప్రకటించారు. గుండాల మండలం అధ్యక్షులు కొడెం ముత్యంచారి, అశ్వాపురం మండలం అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, రమణయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంబొయిన ముత్తయ్య, గాదె కేశ్వరెడ్డి, పులపల్లి సుధాకర్ రెడ్డి, గుండాల దుర్గ, జనపాటి వేణు, సాంబశివరావు, పాలంచ రాములుషకిల్, బోర్రా భద్రయ్య, బోర్రా శ్రీను, బోర్రా సత్యనారాయణ, తాటి సత్యనారాయణ, సర్పంచ్ తాటి వీరాంజనేయులు, పాయం వేంకటేశ్వర, శర్పా వేంకటేశ్వర్లు, నియోజకవర్గం స్థాయి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పలు మండలాల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, యువజన కాంగ్రెస్ నాయకులు, పార్టీ అనుబంధ సంస్థ ప్రతినిధులు, మహిళా నాయకురాళ్ళు, పలు మండలాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, సోషల్ మీడియా సభ్యులు, విజయ్ గాంధీ యువసైన్యం పాల్గొన్నారు.



# భారత్ జోడో యాత్రలో రాహూల్‌తో మధిర శ్రేణులు

**-కలిసి ముందుకుసాగిన భట్టి విక్రమార్క, నందిని-నిబద్దత కలిగిన నాయకునిగా భట్టికి కితాబు**





మధిర,నవంబర్1(ప్రభాతవార్త

తెలంగాణాలో కొనసాగుతున్న కాంగ్రెస్‌పార్టీ అగ్రనేత ఎంపి రాహూల్‌గాంధీ భారత్‌జోడో పాదయాత్ర మంగళవారం హైదరాబాద్‌లో కొనసాగింది. ఈయాత్రలో పాల్గొనేందుకు మధిర నియోజకవర్గం నుండి స్థానిక ఎమ్మెల్యే,సిఎల్‌పి నేత మల్లుభట్టివిక్రమార్క నేతృత్వంలో అన్ని మండలాల నుండి సోమవారం భారీ ఎత్తున తరలివెళ్ళిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు రెండురోజులుగా రాహూల్ గాంధీ యాత్రలో పాలుపంచుకుంటు న్నారు. ఈక్రమంలో మంగళవారం ఉదయం ఆయన యాత్రప్రారంభం నుండి పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, సిఎల్‌పినేత మల్లుభట్టివిక్ర మార్క, ఆయన సతీమణి అమ్మ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నందిని రాహూ ల్‌తో పాటు నడకసాగిం చారు. ఈసందర్భంగా మల్లు నందినితో మాట్లాడిన రాహూల్‌గాంధీ తెలంగాణ రాజకీయాలు ప్రత్యేకించి ఖమ్మంజిల్లాకు సంబందించిన అంశాలపై ఆరాతీసినట్లు తెలిసింది. ఈక్రమంలో నియోజకవర్గంతో పాటు జిల్లా నుండి పెద్దఎత్తున శ్రేణులు పాలుపంచుకోవడంతో ఆయన సంతోషాన్ని వ్యక్తం చేస్తూ, తన పాదయాత్ర విజయవంతం చేసేందుకు రాష్ట్ర నాయకత్వం ప్రత్యేకచొరవ చూపుతున్నారని, దిశానిర్దేశనం చేయడంలో మల్లుభట్టి విక్రమార్క పార్టీకి నిబద్దత కలిగిన నాయకునిగా కృషిచేస్తున్నారని, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జిల్లా నుండి శ్రేణులను తరలించడంలో నాయకులను సమాయత్తం చేసి నందిని చేసిన కృషిని ప్రత్యేకంగా అభినందించినట్లు నాయకులు పేర్కొనడం గమనార్హం. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని గెలిపించే బాద్యత మీఅందరిదేనని రాహూల్ పేర్కొనడంతో పాటు నియోజకవర్గం నుండి పాల్గొన్న ముఖ్య నాయకులతో ఆయన సెల్ఫీలు దిగి వారిలో ప్రత్యేకంగా జోష్‌ను నింపినట్లు వారు పేర్కొన్నారు. దీనితో పాటు త్వరలోనే తెలంగాణాలో పర్యటిస్తానని నాయకులతో పాటు మీరంతా కలిసి పార్టీ విజయానికి కృషిచేయాలని పేర్కొన్నట్లు వారు పేర్కొన్నారు.

## ప్రవేటుకు ఇవ్వకుంటే పెడార్థమే..!

(1వ పేజీ తరువాయి)

ఇప్పుడా పరిస్థితి ఈ గనిలో కనిపించడం లేదు. సాధారణంగా ఏదైనా ఓసీలో ఒక క్యూబిక్ మీటర్ బొగ్గు తీయాలంటే, కనీసం ఐదారు క్యూబిక్ మీటర్ల మట్టి తీయాల్సి ఉంటుంది. ఈ గనిలో మాత్రం 1:11.28 నిష్పత్తిలో ఉండటంతో యాజమాన్యం తలపట్టుకొని ఒక నిర్ణయానికి వచ్చింది. ప్రవేటు కాంట్రాక్టర్లతో తీస్తే ఉదాహరణకు రూ.100 ఖర్చు అయితే, కంపెనీ ద్వారా పనులు నిర్వహిస్తే రూ.200 వస్తుందట. అందుకే మట్టి, బొగ్గు తీసే పనుల్ని ప్రవేటుకు అప్పగించి, పర్యవేక్షణ మాత్రం సింగరేణి చూసుకునే విధంగా నిర్ణయం చేసినట్లు సమాచారం. అలా అని ఇక్కడున్న కార్మికుల్ని ఎవరినీ ఇక్కడి నుంచి పంపకుండా, పర్యవేక్షణ బాధ్యతల్ని పూర్తి స్థాయిలో అప్పగించాలని అనుకుంటున్నట్లు తెలుస్తుంది.

**2.5 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు..**

జేకే-5 ఓసీ ఎక్స్టెన్షన్ గనిలో 2.5 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయని నిర్ధారించారు. గతంలో ఉన్న బొగ్గు కంటే నాణ్యత తక్కువగా ఉన్న బొగ్గు లభ్యం అవుతుందని, జి-12, జి-14 గ్రేడ్ల బొగ్గు ఉందని గుర్తించారు. ప్రస్తుతం బొగ్గు ధరలు అధికంగా ఉండటంతో ఖర్చులు తగ్గించి, లాభాలు ఘడించాలని చేస్తున్న నిర్ణయం అని తెలుస్తుంది. ఈ ఉపరితలగని 12 ఏళ్ల జీవిత కాలం ఉండగా, 1.114.5 హెక్టార్ల భూమి అవసరం ఉంది. ఆ భూమిలో కేవలం 151 హెక్టార్ల భూమి ఫారెస్ట్ భూమి కాగా, 94 హెక్టార్ల భూమి ప్రభుత్వానిది. మిగతా అంతా ఇప్పటికే సేకరించి ఉన్న సింగరేణి భూమి కావడంతో పరిహారం కూడా అంతగా చెల్లించాల్సిన అవసరం ఉండదని యాజమాన్యం ఆలోచన. ఈ గనికి ఒక్క విజయలక్ష్మినగర్ గ్రామం మాత్రమే నష్ట పోవాల్సి వస్తుందని, అక్కడ 90 ఇళ్లకు ప్రత్యామ్నాయం చేయాల్సి ఉంటుందని, వారు కూడా ప్రస్తుతం సింగరేణి భూమిలోనే ఉన్నారనేది సింగరేణి అభిప్రాయం. ఇక మట్టితీసే పనులతో పాటు, బొగ్గు తీసే పనులను కూడా పూర్తి స్థాయి బ్లాస్టింగ్ లేకుండా, రిబ్బర్‌తో బ్లాస్టింగ్ చేస్తే ప్రమాదం ఉండదని, కేవలం దుమ్ము మాత్రమే ఎగిసి పడే అవకాశం ఉంటుందని యాజమాన్యం అంటుంది.

**ప్రవేటుకు ఇవ్వకుంటే ఇల్లెందు భవితవ్యం కష్టం..**

ఇల్లెందులోని జేకే-5 ఓసీ ఎక్స్టెన్షన్ గనిలో బొగ్గు తీసే పనులు ప్రవేటుకు ఇవ్వకుంటే సింగరేణికి పుట్టినిల్లు అయిన ఇల్లెందు భవిష్యత్తు ప్రశ్నార్థకమే అని చెప్పొచ్చు. అంటే 12 ఏళ్ల పాటు ఉన్న కార్మికులతో ఉన్న బొగ్గు నిల్వలు తీసేందుకు అందరూ అంగీరిస్తే యాజమాన్యం కూడా ఒక నిర్ణయానికి వచ్చే అవకాశం ఉంది. లేకుంటే ఇక్కడున్న ప్రస్తుత జీఎం కార్యాలయాన్ని కూడా కొత్తగూడెం తరలించే ఆలోచనలో పడినట్లు సమాచారం. కార్మికులకు ఇబ్బంది లేకుండా, కంపెనీకి నష్టం రాకుండా ఇదే ఏరియాలోని టేకులపల్లి మండలం కోయగూడెం ఉపరితలగనిలో మట్టి, బొగ్గు తీసే పనులు ప్రవేటు వారు ఎలా చేస్తున్నారో, సింగరేణి అధికారులు, కార్మికులు, ఉద్యోగులు ఎలా పర్యవేక్షిస్తున్నారో అదే రీతిలో చేపడతామని అంటున్నారు. ఇప్పుడున్న కార్మికుల్ని, అధికారులు, ఉద్యోగులను ఎక్కడికీ పంపే అవకాశం లేకుండా చేపడుతున్న చర్యలకు అందరూ సహకరించాలని కోరుతుంది. ఇక్కడ ఓబీ 500 మీటర్ల లోతు వరకు తీస్తేనే బొగ్గు నిల్వలు బయట పడనున్నందున ఈ చర్యలు తీసుకోవాల్సి వస్తుందని సింగరేణి యాజమాన్యం మనసులోని మాట. ఈ పనులు కొనసాగితే మట్టిని ప్రస్తుత జేకే-5 ఓసీని పూడ్చేందుకు నిర్ణయం చేయగా, మట్టిని తరలించేందుకు ఇల్లెందు- మహబూబాబాద్ రోడ్డుకు, ఇల్లెందు-కారేపల్లికి అంతరాయం రాకుండా ఉండేందుకు మహబూబాబాద్ రోడ్డులో హైలెవల్, కారేపల్లి రోడ్డులో లోలెవల్ వంతెనల నిర్మాణానికి రూ.20 కోట్లు కూడా కేటాయించి పనులు ముమ్మరం చేసేందుకు సిద్దం అయ్యారు. ఇంతలో కార్మికులు, సంఘాల నుంచి బొగ్గు తీసే పనులు ప్రవేటు పరం చేయొద్దన్న స్వరం రావడంతో యాజమాన్యం సందిగ్దంలో పడి, ఇల్లెందు భవిష్యత్తుని ఆలోచించమని కోరుతుంది.

## మధ్యాహ్న భోజనం తనిఖీచేసిన ఎంపిడిఓ



బోనకల్, నవంబర్ 1, ప్రభాతవార్త ః

బోనకల్లు మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామ కెవియం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళ వారం మధ్యాహ్న భోజనాన్ని మంగళ వారం మండల అభివృద్ధి అధికాఇర వేణుమాదవ్ తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా మధ్యాహ్న భోజన పథాకాన్ని పరిశీలించి అమలు పరిచే విధానాన్ని అడిగి తెలుసు కున్నారు. పిల్లలను అడిగి ఏలాంటి ఆహారం ఇస్తున్నారని...? పరిశీలన చేశారు. మెను ప్రకారం పిల్లలకు సరైన పోషక పదార్దాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఉపాద్యాయులను కోరారు. అనంతరం సర్పంచ్ మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ.... గ్రామంలో స్కూలు పిల్లలు డ్రాప్ టు లేకుండా చేసే విధానంలో ఉపాధ్యాయులు కృషి అభినందనీయమని అన్నారు. అనంతరం గ్రామంలో ఎస్సై, పోలీసు కానిస్టేబుల్ పోస్టులకు ప్రిపేర్ అవుతున్న వారికి స్కూల్ ఆవరణలో 300ల మీటరులతో ఏర్పాటు చేసిన రన్నింగ్ ట్రాక్‌ను పరిశీలించాలని కోరారు. ఈ రన్నింగ్ ట్రాక్ ద్వారా వారి భవిష్యత్తు మారాలని అన్నారు. సర్పంచ్‌ని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మర్రి తిరుపతిరావు, ఎంపీడీవో వేణుమాదవ్, ఎంపీవో సుబ్రహ్మణశాస్త్రి, హెచ్ఎం రమేష్, పీఈటీ మాధవరావు, సామాజిక కార్యకర్త, బరకయ్య, పంచాయితీ కార్యదర్శి పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.




## ఎఈపి 2020, ఎన్‌పీఎస్‌లు రద్దు చేయాలి



బోనకల్, నవంబర్ 1, ప్రభాతవార్త ః

కేంద్ర ప్రభుత్వం ఆమోదించిన జాతీయ విద్యా విధానం దేశ సమైక్యతకు, రాజ్యాంగ విలువలకు ప్రమదమని, దాన్ని విరమించుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ ఐక్య ఉపాధ్యాయ పెడరేషన్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు మంగళవారం డిమాండ్ చేశారు. మండల స్థాయి కాంప్లెక్స్ కమిటీల ఎన్నిక కార్యక్రమంలో మాట్లాడుతూ దేశ లౌకిక, పెడరల్ విధానాన్ని దెబ్బతీసే ఎన్ఈపి ప్రమాదకరమన్నారు. సీపీఎస్‌ని రద్దు చేసి పాతపెన్షన్ అమలు చేయాలన్నారు. దేశమంతా ఒకే విధానం అమలు చేయాలని చూసునతన్న కేంద్ర పాలకులు ఒకే పెన్షన్ విధానం ఎందకు అమలు చేయరని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన విధంగా ఉపాధ్యాయుల బదిలీలు, ప్రమోషన్లు, నియామకకాలు చేపట్టాలన్నారు. గత 3 విడతలుగా నబకాయి ఉన్న కరువు భత్యం చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న ఎరియర్ బిలన్స విడుదల చేయాలని, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, రిటైర్మెంట్ బెనిఫిట్స్ చెల్లింపులో జాప్యాన్ని నివారించాలని కోరారు.

**- కాంప్లెక్స్ కమిటీల ఎన్నిక:** స్కూల్ కాంప్లెక్స్ కన్వీనర్‌గా పి గోపాలరావు, కో కన్వీనర్‌లుగా డి అనిత, ఎంవీ చెన్నారావు, జానకిపురం కాంప్లెక్స్ కన్వీనర్‌గా ఎం నారాయణ, కో కన్వీనర్‌గా జి శ్రీనివాస్, వి నాగమణి, కలకోట కాంప్లెక్స్ కన్వీనర్‌గా వి మురళి, కో కన్వీనర్‌గా లవకుశ, నసీమా, సుల్తానాలు ఎన్నికైయ్యారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ , ఏ పుల్లారావు, బి సౌభాగ్యలక్ష్మి, పి నర్సింహారావు, సదాబాబు, ఉపాధ్యాయులు రంగారావు, సురేష్, అరుణకుమారి, బి ప్రీతం, పద్మావతి, పద్యలత, తదతరులు పాల్గొన్నారు.

## 10 లోగా ఓపెన్‌స్కూల్‌లో చేరికలు



**-గోడపత్రికలను ఆవిష్కరించిన తహశీల్దార్**

మధిర, నవంబర్1(ప్రభాతవార్త

విద్యను మద్యలో నిలిపివేసిన వారు ఓపెన్‌స్కూల్‌లో చేసి పదోవతరగతి, ఇంటర్ విద్యను అభ్యసించవచ్చునని తహశీల్దార్(ఎఫ్ఎసి) కృష్ణసాగరపురాజేష్ పేర్కొన్నారు. మంగళవారం తమ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఓపెన్‌స్కూల్ అడ్మిషన్లకు సంబందించిన వివరాలతో కూడిన గోడప్రతులను ఓపెన్‌స్కూల్ సొసైటీ జిల్లా కో-ఆర్డినేటర్ పాపారావు, ఎంపిడివో విజయభాస్కర్‌రెడి లతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఓపెన్‌స్కూల్ సొసైటీ ద్వారా టెన్త్,ఇంటర్ విద్యను అభ్యసించేందుకు ఈనెల 10వ తేదీవరకు అవకాశం ఉన్నదని, దీనిని ఆసక్తి కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇందుకు గాను మధిర పట్టణంలోని టివిఎం ఉన్నతపాఠశాలలో నేరుగా కాని, సెల్;9441018685ని సంప్రదించాలని కోరారు.




# డీసీసీబీ, సహకార సంఘంలో రికార్డుల తనిఖీ



కొత్తగూడెం టౌన్, నవంబర్ 1 - ప్రభాతవార్త: ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం, డీసీసీబీ కార్యాలయాల్లో సమాచార హక్కు చట్టం కింద రికార్డుల తనిఖీ జరిగింది. తెలంగాణ రాష్ట్ర సమాచార కమీషన్ ఆదేశాల మేరకు టేకులపల్లి డీసీసీబీ మేనేజర్ పి.వెంకటకృష్ణారావు సమాచార హక్కు ధరఖాస్తుదారుడు గంగాధర్ కిశోర్‌కుమార్ ధరఖాస్తుకు అందుబాటులో ఉన్న వివరాలు అందజేశారు. అదే విధంగా మాన్యువల్ రికార్డులను ఆన్‌లైన్ రికార్డులతో సరిచూసుకునేందుకు డీసీసీబీ మేనేజర్, ప్యాక్స్ సీఈవోల ఆధ్వర్యంలో అనుమతించారు. ఇప్పటి వరకు 6584 మంది రైతులు సభ్యులుగా ఉన్న బేతంపూడి సొసైటీలో రుణ సౌకర్యం పొందుతున్న 3219 మంది రైతుల పంట రుణాల విషయంలో 2018 నుంచి రూ.9.40 కోట్లు పంట రుణాలు లక్ష్యం నిర్దేశించగా రూ.9,51,53,000 చేరుకున్నారని, అలాగే 2020 ఏడాదిలో రూ.12 కోట్ల 50 లక్షలు పంట రుణాలు లక్ష్యంలో రూ.12 కోట్ల 44 లక్షల 91 వేలు లక్ష్యాన్ని చేరుకున్నారన్నారు. ఇప్పటి వరకు 21 మంది రైతులకు రూ.10.50 లక్షలు బీమా చెల్లింపులు జరిగాయని అన్నారు. అర్హత కలిగిన వారందరికీ తమ పరిధిలో చేయాల్సిన సహాయం తప్పకుండా చేస్తామని నేరుగా కార్యాలయానికి వచ్చి తమ సిబ్బంది వద్దనే ఏ వివరాలైనా తెలుసు కోవచ్చని మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, లోన్ ఎగవేతదారులకు రికవరీ కోసం నోటీసులు జారీ చేస్తున్నామని మేనేజర్ వెంకటకృష్ణారావు తెలిపారు.

# రామయ్యను దర్శించుకున్న శ్రీవిజయశంకరస్వామీజీ



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని తిరుమల తిరుపతి దేవస్థాన అన్నమయ్యకళాక్షేత్రపీఠాధిపతి శ్రీవిజయశంకర్ స్వామీజీ మంగళవారం దర్శించుకున్నారు. ఈయనకు దేవస్థాన అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థానంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మవారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేసి తీర్థప్రసాద వితరణ గావించారు. అనంతరం పాత్రికేయులతో శ్రీవిజయ శంకర్‌స్వామీజీ మాట్లాడుతూ .. వెంకటేశ్వరస్వామికి పరమభక్తులు అయిన తాళ్ళపాక అన్నమాచార్యులు నివసించినటువంటి ఇంటిని 2003వ సంవత్సరంలో తిరుమల తిరుపతి దేవస్థానం కూల్చివేసిందని, అంతేకాకుండా 2007వ సంవత్సరంలో తాళ్ళపాక అన్నమాచార్యుల విగ్రహాలు ప్రతిష్టిస్థామని చెప్పి ఇంతవరకు ప్రతిష్టించలేదని అన్నారు. వెను వెంటనే అన్నమయ్య ఇల్లు, విగ్రహాలను ప్రతిష్టించాలని అక్టోబర్ 5వ తేదీ 2022 నుండి అంతర్వేది నుండి అన్నమయ్యగురుసాధన చైతన్యరథయాత్రను ప్రారంభించి అనేక సంస్థలను,హిందులకు ఐక్యం చేసుకుని, 11 లక్షల మంది సంతకాలు సేకరించి తిరుమల తిరుపతి ఈవో సమర్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ చైతన్యరథయాత్రలో భాగంగా మంగళవారం భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకోవడం జరిగిందని అన్నారు.



## సీజనల్ వ్యాదులపై కళాజాత ప్రదర్శన

కొత్తగూడెం టౌన్, నవంబర్ 1 - ప్రభాతవార్త:



కలెక్టర్ ఆదేశాల మేరకు సమాచార పౌరసంబంధాల శాఖ సౌజన్యంతో తెలంగాణ సాంస్కృతిక సారధి కుమారి కళాబృందం ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కలినంపచారు. సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు, హరితహారం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కొత్తగూడెం ఒకటో వార్డులో పాటలు, మిమిక్రీ, పల్లె సుద్దులు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. కౌన్సిలర్ విజయ్, కళాకారులు కృపానందం, గురవయ్య, రవి, మూస, వెంకన్న, అంజలి పాల్గొన్నారు.

## పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి

కొత్తగూడెం టౌన్, నవంబర్ 1 - ప్రభాతవార్త:



జిల్లాలో తీవ్రంగా ఉన్న పోడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని, పోడు భూమినే నమ్ముకొని జీవనం సాగిస్తున్న పేదలు స్వేచ్ఛగా సాగుచేసుకునే అవకాశం కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ ఫాషా కోరారు. పోడు సమస్యను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందించారు. వై.శ్రీనివాసరెడ్డి, కంచర్ల జమల య్య, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, బోయిన విజయ్‌కుమార్, నేరేళ్ల శ్రీనివాస్, సత్యనారాయణ చారీలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే వనమా జన్మదిన వేడుకలు

కొత్తగూడెం, నవంబర్ 1 - ప్రభాతవార్త: నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. భారీ ఎత్తున అభిమానులు, కార్యకర్తలు కదలి వచ్చి నియోజకవర్గ వ్యాప్తంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పూలమాలలతో ఎమ్మెల్యేను ముంచెత్తారు. ప్రతీ బస్తీ, ప్రతీ పల్లె నుంచి వేఉలాది మంది పాత పాల్వంచ వనమా స్వగృహానికి తరలి వచ్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు. భారీ ఎత్తున బాణసంచాలు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. అపర భగీరథుడు, అపర రాజకీయ చాణక్యుడు వనమా వెంకటేశ్వరరావు అని అన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేయించి గజమాలతో సన్మానించారు.



## అంగన్‌వాడీల ఉద్యోగ భద్రతకై పోరాడుదాం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



అంగన్‌వాడీ సిబ్బంది ఉద్యోగ భద్రతకై పోరాడాలని యూనియన్ రాష్ట్ర కార్యదర్శి సీ.హెచ్.సీతాలక్ష్మి కోరారు. సారపాక నకిరిపేటలో జరిగిన యూనియన్ సమావేశంలో మాట్లాడుతూ .. గత 46 సంవత్సరాలుగా మాతా శిశు సంరక్షణలో అనేక సేవలందిస్తూ అరకుర వేతనాలతో జీవనం సాగిస్తున్న అంగన్‌వాడీ టీచర్స్, ఆయాలు పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. ఈ నెల 12న కొత్తగూడెంలో జరిగే అంగన్‌వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా రెండు మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావవేంలో ఏఐటీయూసీ జిల్లా అద్యక్షులు నరాటి ప్రసాద్, కార్యదర్శి వేల్పుల మల్లికార్జున్, యూనియన్ నాయకులు అరుణ, శ్రీదేవీ, రమణ, మాలతి, భవానీ, బాలమ్మ, రాజేశ్వరి, రజిని, మంజుల, జ్యోతి, రచన, తార, మంగ, నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## అదనపు ఎస్సై రమణారెడ్డి ఆధ్వర్యంలో ప్రధానరహదారిపై తనిఖీలు

సారపాక, ప్రభాతవార్త : బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గాందీనగర్ ప్రధాన రహదారిపై అదనపు ఎస్సై రమణారెడ్డి ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే సరైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపినా చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, ప్రాణాలు రక్షించుకునే విదంగా హెల్మెట్ మనల్ని రక్షిస్తుందని తెలిపారు. పెండింగ్ చలానాలు త్వరిత గతిన చెల్లించాలని అన్నారు. గంజాయి, గుట్కా తదితర హానికర పదార్థాలతో పట్టుబడితే కటకటాలు పాలు కావాల్సిందేనని వాహనాదారులకు అవగాహన కల్పించారు. ఈ తనిఖీలలో కానిస్టేబుల్ సాగర్, సిబ్బంది ఉన్నారు.



# క్రీడాప్రాంగణం పనులను పరిశీలించిన జెడ్పీ సీఈవో

*లక్ష్మీదేవిపల్లి, నవంబర్ 1 - ప్రభాతవార్త:*
మండలంలో జరుగుతున్న గ్రామీణ క్రీడాప్రాంగణం పనులను జెడ్పీ సీఈవో విద్యాలత పరిశీలించారు. మండలంలోని శ్రీనగర్‌కాలనీ, సాటివారిగూడెం పంచాయతీల్లో నిర్మాణంలో జరుగుతున్న పనులను పరిశీలించి సూచనలు చేశారు. త్వరితగతిన పనులు పూర్తి చేయాలని చెప్పారు. ఆమె వెంట ఎంపీడీవో రామారావు, ఈసీ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు పాషా, శివవాణి, టీఏలు రేణుక, నాగరాజులు పాల్గొన్నారు.



## గ్రంథాలయంలో వట్టికోట ఆళ్వార్‌స్వామి జయంతి



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, నవంబర్ 1 - ప్రభాతవార్త:*
తెలంగాణ ప్రజా సాహిత్యానికి పాదులు వేసి ప్రాణం పోసిన ఆధ్యుడు వట్టికోట ఆళ్వార్ స్వామి అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆళ్వార్‌స్వామి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన రచించిన రచనల గురించి వివరించారు. గ్రంథ పాలకులు మణిమృదుల, వరలక్ష్మీదేవి, పాఠకులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన

*కొత్తగూడెం క్రైం, నవంబర్ 1 - ప్రభాతవార్త:*



జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఇక నుంచి ప్రతి నెల ఒకటో తేదీన డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమం జరుగుతుందని జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి మొత్తం 19 ఫిర్యాదులు, సమస్యలను స్వీకరించామన్నారు. బాధితుల సమస్యల పరిష్కారం కోసం వెంటనే అధికారులు చర్యలు చేపట్టేలా ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈసమయంలో ఫోన్ ద్వారా తమ సమస్యలను తెలుసుకొని బాధితులు ఎస్పీ కార్యాలయానికి వచ్చి నేరుగా తమని సంప్రదించవచ్చని కోరారు.

## నాగారం కాలనీలో మహిళా చట్టాల పట్ల అవగాహన

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 1 - ప్రభాతవార్త:*
నల్సా న్యూఢిల్లీ ఆదేశాల ప్రకారం పౌరులను బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలో మారుమూల గ్రామంలో ఉన్న ప్రజలకు చట్టాల పట్ల కనీస అవగాహన కల్పించేందుకు అక్టోబర్ 31 నుంచి నవంబర్ 13వ తేదీ వరకు ప్రవేశపెట్టిన ఎంపవర్‌మెంట్ ఆఫ్ సిటిజన్స్, హాక్ హమారా కార్యక్రమంలో భాగంగా న్యాయ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. పాల్వంచ మండలం నాగారం కాలనీలో మహిళల చట్టాలపై అవగాహన కల్పించారు. పారా లీగల్ వలంటీర్ అనురాధ, ఎన్‌జీవో సంజీవరెడ్డి, గ్రామ ప్రజలు నాగమణి, పద్మ, విజయ, నాగమణి, బాజు పాల్గొన్నారు.




## వీహెచ్‌పీ ఆధ్వర్యంలో గోపూజ

*పాల్వంచ టౌన్, నవంబర్ 1 - ప్రభాతవార్త:*



గోపాష్టమ్రి సందర్భంగా పాల్వంచ పట్టణ, మండలంలోని పాత పాల్వంచలోని సాయినగర్, మంచికంటినగర్‌లోని అన్నపూర్ణ గోశ్త్రాలలో, సీతానగర్ కాలనీలోని పలు ప్రదేశాల్లో ఘనంగా గోపూజలు నిర్వహించారు. గోవులను పసుపు కుంకుమలతో, పూలతో అలంకరించి, పూజలు నిర్వహించి గోగ్రాసం, పండ్లు వినిపించి ప్రదక్షిణలు చేసి మంగళహారతులు ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఆంజనేయశర్మ, గడిదేశి వెంకటేశ్వర్లు, గంగాధరి సీత, నూనావత్ శంకర్ సాధూ, చెంచాని శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలి: కనకయ్య

*చండ్రుగొండ, నవంబర్ 1 - ప్రభాతవార్త:*
వ్యవసాయ కార్మికులకు సమగ్ర చట్టం తేవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అన్నవరపు కనకయ్య అన్నారు. మండలంలోని లక్ష గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన వ్యవసాయ కార్మిక సంఘం ఆరవ మండల మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. వ్యవసాయ కార్మికులు పెరిగిన అధిక ధరలతో జీవించలేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ కార్మికుల సంక్షేమం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇళ్ల స్థలాలు ఇండ్లు కనీస వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, రానున్న కాలంలో ఈ సమస్యలపై సమరశీల పోరాటాలు, ఉద్యమాలు చేస్తామన్నారు. అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్ష, కార్యదర్శులుగా తూరుపాక శ్రీను, పెద్దిన్ని వేణు, ఉపాధ్యక్షులుగా ఉప్పతల గోపాల్, సహాయ కార్యదర్శిగా చింతల సరస్వతి, సభ్యులుగా పద్దం లక్ష్మీ, కాకా కృష్ణయ్య, చాపలడమగు వినోద్, కోండ్రు సెల్వరాజ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో వ్యవసాయం కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు రేపాకుల శ్రీనివాస్, యాసా నరేష్, అవులూరి రామిరెడ్డి, గుర్రంగూడెం పంచాయతీ సర్పంచ్ కాకా సీత, జీఈ మండల కన్వీనర్ రామడుగు వెంకటాచారీ, విప్పర్ల పెద్దవెంకటేశ్వర్లు, కేవీపీఎస్ మండల అధ్యక్షుడు మిర్యాల మోహన్‌రావు, ఎస్‌కే నాగుల్‌మీరా, అబ్దుల్ రెహమాన్, వ్యవసాయ కార్మికులు పాల్గొన్నారు.






## మోదుగు కుటుంబాన్ని పరామర్శించిన పిడమర్తి రవి

*చుంచుపల్లి, నవంబర్ 1 - ప్రభాతవార్త:*



మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు అన్నయ్య కుమార్తె ఆకస్మిక మృతి విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ మాజీ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి నివాళులర్పించారు. రామాంజనేయకాలనీలోని ఆయన ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట రమేష్‌గౌడ్, రవి, శ్రీను, వెంకన్న, సురేష్, ఉపేందర్‌లు ఉన్నారు.

## మిర్చితోటను పరిశీలించిన ఏడీఏ

*చండ్రుగొండ, నవంబర్ 1 - ప్రభాతవార్త:*



మండలంలోని గానుగపాడులో రైతులు సాగు చేస్తున్న మిర్చితోటలను అశ్వారావుపేట వ్యవసాయ సహాయ సంచాలకులు అఫ్జల్‌బేగం పరిశీలించారు. మిర్చిలో వచ్చే తెల్లదోమ, తామరపురుగు ఏ విధంగా నివారించుకోవాలో రైతులకు తగు సూచనలు ఇచ్చారు. మిరపలో పసుపు, నీలిరంగు జిగురు అట్టల వాడకం వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ చెవుల చందర్‌రావు, రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సంక్షేమంపై అన్ని ఏరియాల అధికారులతో జీఎం సమీక్ష

*కొత్తగూడెం టౌన్, నవంబర్ 1 - ప్రభాతవార్త:*



సింగరేణి సంస్థలో ఉన్న ఉద్యోగుల సంక్షేమంపై అన్ని ఏరియాల పర్సనల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో జీఎం పర్సనల్ బసవయ్య సమీక్షా సమావేశం నిర్వహించారు. సింగరేణి ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్‌లో ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. సీపీఆర్ఎంఎస్, ఈడీసీపీఎస్ క్లైయిమ్‌లకు సంబంధించి సమస్యలను పరిష్కరించాలన్నారు. ముఖ్యంగా రిటైర్డ్ ఉద్యోగులు, నామిని సీఎంపీఎఫ్ పెన్షన్, అదే విధంగా సీపీఆర్ఎంఎస్, ఈడీసీపీఎస్ ప్రతీ ఏడాది సమర్పించే లైఫ్ సర్టిఫికెట్‌ను జీవన్ ప్రమాణ్ వెబ్‌సైట్ యాప్ ద్వారా సమర్పించే విధానాన్ని సంబంధిత ఏరియా అధికారులకు వివరించారు. ప్రతీ మూడు నెలలకు ఒకసారి ఆడిట్ చేయించాలని, ఏరియా పర్సనల్ హెచ్‌వోడీలు క్యాంటీన్లను తనిఖీ చేయాలన్నారు. ఈ సమావేశంలో డీజీఎం పర్సనల్ జీవీ కిరణ్‌కుమార్, ఏజీఎం మురళీధర్‌రావు, డీవైపీఎం ముకుంద సత్యనారాయణ, సీనియర్ పీవోలు బేతిరాజు, గట్టు స్వామి, సుశీల్‌కుమార్, శివకుమార్, సుజ్ఞాన్, ప్రవీణ్‌కుమార్, జేఏవో రామారావులు పాల్గొన్నారు.

# బృహత్ పల్లెప్రకృతి వనం బోరునీరు వేరుశెనగతోటకు మళ్లింపు

- అధికారుల నిర్లక్ష్యంతో ఎండిపోతున్న పల్లె ప్రకృతివనం
- డబుల్ బెడ్‌రూం సముదాయం వద్ద నీరు రోడ్డుపైకి చేరడంతో ఇబ్బందులు




*ములకలపల్లి నవంబర్, 01 ప్రభాతవార్త :*
రాజుల సోమ్ము.. రాళ్లపాలు... అన్నచందంగా మారింది.ములకలపల్లి బృహత్ పల్లెప్రకృతి వనం పరిస్థితి.ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా లక్షల రుపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన బృహత్ పల్లెప్రకృతి వనంలో బోరుకు సంబందిన నీరు వనంతో పెరుగుతున్న మొక్కలకు కాకుండా పక్కనే ఉన్న ఓ రైతు తన పొలంలో సాగుచేసిన వేరుశెనగతోటకు మళ్లించి ప్రభుత్వ లక్ష్యాన్ని నీరుగారుస్తున్నారు.దీని ఫలితంగా ప్రకృతివనంలో పెరగాల్సిన మొక్కలు ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఇంత జరుగుతున్న పంచాయితీ అధికారులు పట్టించుకోవడంపై సర్వత్రా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.హరితహారం లక్ష్యంగా ప్రభుత్వం పల్లెప్రకృతివనాలు, బృహత్ పల్లెప్రకృతివనాలు,హరితహారంలో మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలను చేపడుతుంటే ఇక్కడ మాత్రం అధికారుల నిర్లక్షంతో అన్ని సౌకర్యలు కలిగిన బృహత్ పల్లెప్రకృతివనంలో ఉన్న బోరునీరు ఓ రైతు గత కొంతకాలంగా తన



వేరుశెనగతోటకు వాడుతున్న పట్టించుకోకపోవడానికి గల కారణాలు ఏమిటని పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు.అంతే కాకుండా ఆతోటకు వాడిన నీరుసైతం పక్కనేవున్న డబుల్ బెడ్‌రూం సముదాయం వద్ద ప్రదాన రహదారిపైకి చేరి బురదమైయంగా మారడంతో అటు కాలనీ వాసులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై ప్రభాతవార్త పంచా యితీ కార్యదర్శి అశోక్ ను వివరణ కోరగా ఆ రైతు తానుసాగు చేసే వేరుశెనగతోటకు బృహత్ పల్లెప్రకృతి వనంలోని బోరునీటిని వాడే విషయం ఈరోజే తెలిసిందని అయితే ప్రకృతివనం ప్రారంభ సమయంలో విద్యుత్ సరఫరా,బోరు ఏర్పాటు చేయకపోవడంతో మొక్కలు ఎండిపోకుండా ఉండేందుకు తనవద్ద నుంచి బోరునీటిని మొక్కలకు వాడేమని అయితే ఆ సమయంలో రైతుకు నీటిని వాడుకున్నందుకు నగదు ఇస్తామన్న ఆరైతు వద్దని చెప్పెరని, ప్రస్తుతం వనంలోని బోరునీటిని వేరుశెనగతోటకు వాడుతున్నట్లు తెలియదని చెబుతూనే ఈ విషయాన్ని ఎంపీడీవో చిన్న నాగేశ్వరరావు దృష్టకి తీసుకెళ్లగా ఆరైతుతో మాట్లాడి చర్యలు తీసుకోనున్నట్లు సమాదానమిచ్చారు.



# సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులు ప్రారంభం

*ఖమ్మం కార్పొరేషన్, నవంబర్ 1, ప్రభాతవార్త :*
ఖమ్మం నగరంలోని 38వ డివిజన్‌లో మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఆదేశం మేరకు సల్పియా మసీదు రోడ్డులో నూతన డ్రైన్ (కాల్వ) నిర్మాణ పనులను 38వ డివిజన్ కార్పొరేటర్ అలియా షౌకత్ అలీ, ఏఈ శోభన్‌కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీకాంత్‌లు మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టర్ సంక్రాంతి ప్రసాద్, డివిజన్ అధ్యక్షుడు అప్సర్, జవాన్, బంగారి, టీఆర్ఎస్ నాయకులు



గురుమూర్తి, ఉపేందర్, పైపులైన్ ఆపరేటర్ సూర్యం తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది వస్తుంది పోయేది పోతుంది

- పాడింది గోరంత తరలించేది కొండంత
- యద్దేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా

*ములకలపల్లి నవంబర్ 01 ప్రభాతవార్త :*
ములకలపల్లి మండల కేంద్రంలోని నిలువ ఉంచిన ఇసుక ఎన్ని ట్రక్కులు అమ్ముకున్నా తరగని గనిలా మారింది.సంవత్సరం క్రితం రెవిన్యూ అధికారులు పూసుగూడెం పంచాయితీలో అక్రమ ఇసుకను సీజ్ చేసి వేలంపాట నిర్వహించారు.ఈ ఇసుకను ములకలపల్లికి చెందిన ఓ కాంట్రక్టర్ వేలం పాటలో దక్కించుకొని అక్కడ నుంచి ములకలపల్లిలోని పాములేరువాగు సమిపంలోని తన కోళ్ళఫారం ఆవరణలో నిల్వఉంచి రాత్రిపూట గుట్టు చప్పుడు కాకుండా లారీలతో తరిలిస్తున్నాడు.తరలించిన అనంతరం తిరిగి దగ్గరలో ఉన్నా పాములేరు వాగునుంచి రాత్రి ట్రాక్టర్లతో దొంగతనంగా తోలి ఆ నిలువను అలాగే చూపిస్తూ ఇసుక దందా చేస్తున్నట్లు



తెలుస్తుంది.స్థానిక రెవిన్యూ అధికారులకు ఈ విషయం తెలిసినప్పటికి నోరు మెదపకపోవడంపై విమర్శలు వెళ్ళువెత్తుతున్నాయి.

**యాధావిదిగా సాగుతున్న తంతు...**

గడిచిని సంవత్సర కాలం నుంచి మండల కేంద్రంలో ఇసుక దందా ఎద్దేచ్ఛగా సాగుతుండటంపై అధికారులు ఎందుకు స్పందించట్లేదు అన్న చర్చ సాగుతుంది.వేలం పాటలో ఇసుక పాడిన వ్యక్తి ఈ నిలువలు ఇలా ఎన్ని రోజులు..! అసలు ఈ వేలం పాట పాడిన వ్యక్తి దేనినిమిత్తం తీసుకున్నారు. ఇప్పటి వరుకు ఆ ఇసుక ఎంత నిల్వ ఉన్నదనే విషయం స్థానిక రెవిర్యూ అధికారుల దగ్గర ఎలాంటి లెక్కలు లేకపోవడం శోచనీయం.ఈ విషయమై స్థానిక తహశీల్దార్ ఎల్ వీరభద్రంను ప్రభాతవార్త వివరణ కోరగా ఇసుక వేలంపాటలో ములకలపల్లికి చెందిన వ్యక్తి పాటను దక్కించుకున్నారు.పూసుగూడెం నుంచి తీసుకువచ్చి ములకలపల్లిలోని తన కోళ్లఫారంలో నిలువ ఉంచారు.ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు నా దృష్టికి రాలేదు.క్షేత్రస్థాయిలో వెళ్ళిచూడడం జరిగింది.ఆ ఇసుక పాతదే ఇసుక క్రిందికి జారెసరికి దానిని డోజర్ సహాయంతో పైకి అనడంతో తడిగా ఉండి కొత్తగా తోలినట్లు కనిపిస్తుందని వివరణ ఇచ్చారు.

# బయోమెట్రిక్ హాజరు అమలుకు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ విపి గౌతమ్**

*ఖమ్మం, నవంబర్ 1,, ప్రభాతవార్త :*



బయోమెట్రిక్ హాజరు అమలుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ మంగళవారం పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని ప్రజ్ఞా సమావేశ మందిరంలో అధికారులు, తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీరసెస్ ప్రతినిధులతో బయోమెట్రిక్ హాజరుపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గిరిరజన, సాంఘీక సంక్షేమ శాఖల వసతి గృహంలో బయోమెట్రిక్ హాజరును ప్రవేశపెట్టినట్లు... అట్టి దానిని 100శాతం అమలయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ ప్రతినిధులు సమస్యలు గుర్తించి, అన్ని చోట్ల హాజరు బయోమెట్రిక్‌లో నమోదు అయ్యేలా చూడాలని, ట్రెజరీ అదికారులకు బయోమెట్రిక్ హాజరుతో బిల్లుల స్క్రూటీని చేసేలా సూచనలు చేయాలని ఆయన తెలిపారు. విద్యా శాఖలో బయోమెట్రిక్ హాజరు అమలుకు ఉద్దేశించిన జిల్లాల జాబితాలో ఖమ్మం జిల్లాను చేర్చుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. 32ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బయోమెట్రిక్ హాజరుకు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. కళాశాలల్లో బయోమెట్రిక్ హాజరుకు ఉన్న పరికరాల పరిస్థితిని చూసి, వనాటి పునరుద్ధరణకు చర్యలు చేపట్టాలన్నారు. బీసీ సంక్షేమ వసతి గృహాల్లో కరోనఆ3కు పూర్వం ఉన్న బయోమెట్రిక్ హాజరు పరిస్థితిని పరిశీలించాలన్నారు. ఈ సమావేశంలో జిల్ల విద్యాధికారి ఎస్ యాదయ్యచ, డీడీ సాంఘీక సంక్షేమం సత్యనారాయణ, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి కృష్ణానాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి జ్యోతి, జిల్లా ఇంటర్మీడియట్ విధ్యాధికారి రవిబాబు, ఇడిఎమ్ దుర్గాప్రసాద్, టీఎస్‌టీఎస్ ప్రతినిధులు అబిషేక్, పవన్‌కుమార్, భానుతేజ, ప్రహ్లోద్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం: జడ్జి రామారావు

*కొత్తగూడెం లీగల్, నవంబర్ 1 - ప్రభాతవార్త:*



మండల లీగల్ సర్వీసెస్ కమిటీ కొత్తగూడెం ఆధ్వర్యంలో నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రతిపాదించిన ఎంపవర్‌మెంట్ ఆఫ్ సిటిజన్స్ కార్యక్రమంలో భాగంగా ప్రజలను చట్టాల పట్ల అవగాహన కల్పించే ఉద్దేశంతో మంగళవారం సుజాతనగర్ మండలం లక్ష్మీదేవిపల్లి తండా పంచాయతీలో న్యాయచైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. కొత్తగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి రామారావు మాట్లాడుతూ... బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, మారుమూల గ్రామాల్లో ప్రజలకు అవగాహన లేమివల్ల చిన్న వయస్సులో వివాహాలు జరిపించడం వల్ల వారు అనేక శారీరక సమస్యలను ఎదుర్కోవడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కూలీలు లేబర్ ఇన్సూరెన్స్‌ను చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తిరుపతిరావు, పారా లీగల్ వలంటీర్ రాజమణి, ఉప సర్పంచ్ షణ్ముఖ, తులసీరాం, లక్ష్మీ, కానిస్టేబుల్ మోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉచిత వైద్య రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**తలసేమియా వ్యాధి**

**గ్రస్తులకు రక్తదానం**

**భారీగా తరలివచ్చిన రోగులు**



<u>వైద్యావిభాగం ఖమ్మం, నవంబర్ 1 ప్రభాతవార్త :</u>
నగరంలో చర్చి కాంఫౌండ్ ప్రాంతంలో మంగళవారం పేదల పక్షపాతి, నిరుపేద ప్రజల సన్నిది, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోనయతి పల్లా జాన్ రాములు (84)వ జయంతిని పురస్కరించుకొని వారి చిన్న కుమారుడు పల్లా కిరణ్‌కుమార్ ఆద్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం, రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా ప్రముఖ చిన్నపిల్లల డా॥ కూరపాటి ప్రదీప్‌కుమార్, 22వ డివిజన్ కార్పొరేట్ పల్లా రోజులినాలు పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... రాజకీయాలకు, కులాలకు, మతాలకు అతీతంగా పేద నిరుపేదల అని తారతమ్యం లేకుండా నిరంతరం ప్రజల సమస్యలను పోరాడి వారి కోసం శ్రమించి అందరికి ఆత్మబంధువై వారి మనన్నలను పొందిన గొప్ప మహానుభావుడు పల్లా జాన్‌రాములు అలాంటి వ్యక్తి మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం శోచనీయమన్నారు. పల్లా కిరణ్‌కుమార్ మాట్లాడుతూ... ప్రతి ఏట లాగానే ఈ సంవత్సరం కూడా వారి జయంతిని ఘనంగా నిర్వహించమని, అలాగే వారి పేరు మీద ఎన్నో సేవా కార్యక్రమాలు జరిపామని వారి ఆశీస్సులు ఎల్లవేళలలో నిరుపేద, బడగు, బలహీన వర్గాల ప్రజలపై ఉంటాయన్నారు. పల్లా కిరణ్‌కుమార్ పిలుపుమేరకు సుమారుగా 60మంది యూత్ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చారని పేర్కొన్నారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లల కోసం వారి నుండి రక్తం సేకరించి బ్లడ్ బ్యాంకుకు అందించామని తెలిపారు. ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నవృద్దులు, పిల్లలు, పెద్దలు సుమారుగా 1000మంది పైగా వినియోగించుకున్నారని తెలిపారు. ఈ వైద్య శిబిరాన్ని, రక్త శిబిరాన్ని విజయవంతం చేసినందుకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.






## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

<u>భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :</u>
భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు.

# నీకెంత నాకెంత





**కొత్తగూడెం మున్సిపాలిటీ, నవంబర్ 1 - ప్రభాతవార్త:**
అసలే అది కోట్ల రూపాయల టెండర్... తెలిసి తెలిసి ఎవరూ ఆ టెండర్‌ను వదులుకోరు... కానీ ఒకసారి టెండర్ దక్కించుకున్నారంటే ఇక వారి పంట పండినట్లే అవుతుంది... అలానే ఇప్పుడు జరుగుతోంది... ఎందుకంటే ఆ టెండర్ కాంట్రాక్టర్లకు బంగారు గుడ్డు పెట్టే బాతులా మారుతుంది కాబట్టి... అసలు అభివృద్ధి పనుల కోసం విడుదల చేసిన డబ్బులు కాంట్రాక్టర్, అధికారుల జబుల్లోకి వెళ్లిపోతోంది. డబ్బులు మొత్తం ఇలా బూడిదలో పోసిన పన్నీరులా మారితే ఇక అభివృద్ధి ఎలా జరుగుతుందని ప్రజలు ఆరోపిస్తున్నారు. అసలు ఇదంతా చూసిన వారు ఇది అభివృద్ధి పనులు కాదు... అవినీతి పనులు అనే చెప్పక తప్పడం లేదు. మున్సిపాలిటీలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి వారి అవసరాలు తీర్చేందుకు, సమస్యలు పరిష్కరించేందుకు, మౌలిక వసతులు



కల్పించేందుకు అధికారులు నిధులు మంజూరు చేశారు. కానీ కాంట్రాక్టర్ తన వక్రబుద్దిని చూపించి పనులు చేయించడంతో అది కూడా మూన్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. ఎందుకంటే నాసిరకంగా పనులు చేయడం వల్ల అది నాలుగు రోజులు కూడా నిలవలేకపోయింది. సీసీ డ్రైన్ కోసం మున్సిపాలిటీలో కోట్ల నిధులు విడుదల కావడంతో కాంట్రాక్టర్ అసలు సిమెంట్, ఇసుక, కాంక్రీట్ లేకుండానే ఈ డ్రైనేజీని కట్టారో ఏమో తెలియదు కానీ కట్టిన డ్రైనేజీ గోడ నాలుగు రోజులు కూడా ఉండలేదు. ఎక్కడికక్కడ పగుళ్ల వచ్చి విరిగిపోవడంతో అది చూసిన వారంతా హవ్వా... ఇదేం విడ్డూరం.. మొన్ననే కదా కట్టారు అప్పుడే కూలిపోవడం ఏంటని ముక్కున వేలేసుకున్నారు. అయితే ఇది గమనించిన కాంట్రాక్టర్ తనకు బ్యాండ్ పడుతుందని అనుకున్నాడో ఏమో కానీ ఎవరికీ తెలియకుండానే ఆ ముక్కలను తొలగించి మరలా కొత్తగా నిర్మాణాలు చేపట్టేందుకు పూనుకున్నాడు... అసలు అధికారులు అభివృద్ధి పనులు జరిగే సమయంలో క్వాలిటీ చెక్ చేసేందుకు అధికారులు ఒక్కసారి కూడా రాలేదనుకుంటా కాబోలు... అందుకే సదరు కాంట్రాక్టర్ కొత్తరకం ఆలోచనతో రెండు రోజులకే కూలిపోయేలా డ్రైనేజీని నిర్మించి వదిలేశాడు..

**- హవ్వా... ఇదేం విడ్డూరం...**

జిల్లా కేంద్రమైన కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 9వ వార్డులో నూతనంగా నిర్మించిన సీసీ డ్రైనేజీ కాలువను చూసిన వారంతా షాక్ అవుతున్నారు... షాక్ అంటే అదేదో ఏడు వింతల్లో ఒక వింత అనుకునేరు.. కాదండి బాబు... కొత్తగా నిర్మించిన డ్రైనేజీ కాలువ కుప్పలిపోయింది. అసలు నిర్మాణ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ డబ్బులున్నా కానీ వాటిని ఖర్చు చేస్తే ఎక్కడ తనకు మిగలదనుకున్నాడో ఏమో కానీ డబ్బులన్ని దాచిపెట్టి అసలు ఒక బస్తా సిమెంట్‌కు ఒక ట్రాక్టర్ ఇసుకను కలిపి ఉంటాడు కాబోలు అందుకే ఎక్కడికక్కడ కాలువ మొత్తం పగుళ్ల వచ్చి విరిగిపోయింది. అయినా ఐరన్ రాడ్‌లతో డ్రైనేజీని నిర్మిస్తే ఇలా ఎలా కూలిపోతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. నిర్మాణ పనుల గురించి తెలియని వారు కూడా ఈ నిర్మాణాలను చూసి ఆశ్చర్యపోతున్నారంటే అర్థం చేసుకోవాలి వారు చేసిన నిర్వాకం ఎంత గొప్పదో అని. అయినా రామవరం అంటే జిల్లా కేంద్రానికి ఆనుకొని ఉంటుంది. తొమ్మిదో వార్డులో పనులు జరిగితే పరిశీలించాల్సిన అధికారులు కళ్లుమూసుకున్నారో ఏమో కానీ నిర్మాణ పనులు తూతూ మంత్రంగా చేసి వదిలేశారు.



**- నీకెంత... నాకెంత అన్న చందంగా నడుస్తున్న వైనం**

తొమ్మిదో వార్డులో జరిగిన సీసీ డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యతకు తిలోదకాలు ఇచ్చారు. అసలు నాణ్యత ప్రమాణాలు పాటించకుండానే కాంట్రాక్టర్ పనులు పూర్తి చేసేశాడు. ఇది గమనించిన అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. అసలు నీకెంత... నాకెంత అని వాటాలు వేసుకొని మరీ డబ్బులు పంచుకొని ఉన్నారో ఏమో కానీ ఎవరికి వారు మాకేం తెలియదు అన్నట్లుగా ప్రవర్తిస్తున్నారు. అయినా తన వార్డులో జరిగే పనులను కౌన్సిలర్ దగ్గరుండి చూడాలి. పనులను ప్రతీ రోజు పర్యవేక్షించాలి. అయితే పనులు మొత్తం పూర్తి అయి ఆ నిర్మాణం కూలిపోయే స్థితికి చేరుకుందంటే కౌన్సిలర్, అధికారులు ఎంత మేరకు పర్యవేక్షించారో అర్థమవుతుంది. ఎవరికి వారు దొరికిన కాడికి దోచుకుందామంటూ ప్రయత్నించారే తప్ప అభివృద్ధి పనులు నీరుగారి పోతున్నాయని ఎవరూ ఆలోచించుకోలేకపోయారు. అయినా ఇదంతా ప్రభుత్వ ధనం కదా... మన జేబులోది పెట్టేది కాదుకదా... మనకేం కాదులే అన్నట్లుగా ప్రవర్తించడం వల్లనే ఇదంతా జరిగిందని వార్డు ప్రజలు, మున్సిపాలిటీ ప్రజలు ఆరోపిస్తున్నారు.

**- కలెక్టర్ సారూ... జర ఇటు చూడండి...**

జిల్లా కేంద్రం సమీపంలోని రామవరంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పట్టించుకోని అధికారులు ఇక మారుమూల ప్రాంతాల్లో జరుగుతున్న పనులపై అధికారుల పర్యవేక్షణ ఇంకెలా ఉంటుందని జిల్లా ప్రజలు ఆరోపిస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 9వ వార్డులో చివరిలైన్ సైడ్ డ్రైన్ నిర్మించిన నెల రోజులకే కూలిపోవడంతో గుత్తేదారు గుట్టుచప్పుడు కాకుండా జేసీబీతో తొలగించి నూతనంగా మరలా నిర్మిస్తున్నాడు. ఇదంతా చూసిన ప్రజలు షాక్ అయ్యారు. అయినా ఇది మాత్రం అధికారులకు తెలియలేదంటూ మరీ విడ్డూరంగా ఉంది. కాంట్రాక్టర్ మొదట్లోనే నాణ్యతతో పనులు చేయించి ఉంటే ఇలా రెండోసారి పనులు చేయించాల్సి ఉండదు కదా అని అంటున్నారు. కాంట్రాక్టర్, అధికారులు, కౌన్సిలర్ ఇలా ఎవరైనా కానీ కాసులకు కక్కుర్తి పడి ఉండటం వల్లనే డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత లోపించి ఉంటుందని, అసలు టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకుంటే అసలు వాస్తవాలు వెలుగు చూస్తామని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని ఆయన లైసెన్సును రద్దు చేస్తే మరొకసారి ఇలా ఇతర కాంట్రాక్టర్లు తమ వక్రబుద్దిని చూపించరని ప్రజలు కోరుతున్నారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ ఈ విషయంపై పూర్తి విచారణ చేయించి బాధ్యులపై యాక్షన్ తీసుకోవాలని కోరుతున్నారు.




## సింగరేణి విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్1:



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా మంగళవారం ఏరియాలోకి కొండాపురం సీఎస్‌పీ నందు ప్రతిజ్ఞ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(కేసీహెచ్‌పీ) ఎస్.సురేష్, ఇంజనీయర్లు రామకృష్ణ, శ్రీనివాస్, టీబీజీకేఎస్ నాయకులు ఆదిశంకర్, బాలాజీ, ముత్యం, సూపర్‌వైజర్లు సందీప్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో చెత్త సేకరణకు యూజర్ ఛార్జిలు నిలిపివేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్1:



మణుగూరు మున్సిపాలిటీలో చెత్త సేకరించేందుకు వసూలు చేస్తున్న యూజర్ ఛార్జిలు వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ మణుగూరు పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపాలిటీ మేనేజర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈసాల వెంకటేశ్వర్లు, మేర్గు రవీంద్రనాథ్, లింగంపల్లి రమేష్, ముత్యాల వెంకటేశ్వరరావు, వెంకన్న, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలి

**మణుగూరులో టీఆర్ఎస్ పార్టీ మహిళల ప్రదర్శన**

మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్1:



కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ మణు గూరు పట్టణంలో టీఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం ఆధ్వ ర్యంలో మంగళవారం ప్రదర్శన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా పెద్దపెట్టున నినాదాలు చేస్తూ గ్యాస్ బండతో మహిళలు నిరసన ఆందోళన నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇష్టం వచ్చినట్లుగా కేంద్ర ప్రభుత్వం గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచుతుందన్నారు. పెంచిన ధరలు వెంటనే తగ్గించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విదానాలపై నిరంతరం పోరాడుతామన్నారు. పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు, అశ్వాపురం జెడ్పీటీసీలు కామిరెడ్డి శ్రీలత, సూదిరెడ్డి సులక్షణ, పినపాక నియోజకవర్గం టీఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం అధ్యక్షురాలు దాసరి కవిత, మాజీ జెడ్పీటీసీ తోకల లత, పాకాల రమాదేవి, తుగంల చంద్రకళ, డి.రమా, కాయం తిరుపతమ్మ, ఉపేంద్ర, షబాన, మున్ని, కౌసర్, గౌసియా, మాధవి, సరస్వతి, విజయ, సుహాసిని, జ్యోస్న, సరిత తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఎన్నికల్లో ఎవరితోని పొత్తులు లేవు

**కంపెనీ రక్షణ కోసం ఎన్నికలు**

**వెంటనే నిర్వహించాలని కోరాం**

**సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.సీతారామయ్య**



మణుగూరు, ప్రభాతవార్త, నవంబర్1:

సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, ఎవరితోనూ పొత్తులుండవని ఎవరైనా మద్దతు ఇస్తే తప్పక తీసుకుంటామని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.సీతారామయ్య అన్నారు. ఆయన మంగళవారం మణుగూరు ఏరియా పీకేఓసీ-2 వద్ద జరిగిన ఫిట్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికల కాలపరిమితి అయిపోయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా తాత్సారం చేయడం వలన కార్మికుల సమస్యలు పరిష్కారం, కంపెనీ రక్షణ కొరకు ఎన్నికలు నిర్వహించాలని అన్ని సంఘాలు యాజమాన్యాన్ని కోరడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవడం వలన తప్పనిసరి పరిస్థితిలో తమ యూనియన్ హైకోర్టుకు వెళ్లడం జరిగిందన్నారు. మూడు నెలల్లో సింగరేణి ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు తీర్పుని ఇచ్చిందని, ఈ తీర్పు కార్మికుల విజయం అన్నారు. సింగరేణి సంస్థ లాభాలను పక్కదారి పట్టిస్తున్నారన్నారు. సింగరేణి ఓపెన్ కాస్టుల్లో బొగ్గు వెలికి తీసే ప్రక్రియ ప్రైవేట్ వారికి అప్పగిస్తున్నారని, ఈ విధానాన్ని తమ యూనియన్ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. సింగరేణిలో ప్రమోషన్లు వచ్చినప్పుడు పాత వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వారికి నచ్చిన చోట బదిలీ చేసే వారిని తద్వారా కార్మికులకు మేలు జరిగేదన్నారు. నేడు కౌన్సిలింగ్ నిర్వహించడం లేదని, ట్రాన్స్‌ఫర్ల రూపంలో లక్షల రూపాయలు చేతులు మారుతున్నాయని అన్నారు. సింగరేణిలో కొత్త బావులు ఏర్పడాలని తద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ఏది ఏమైన మెరుగైన వేజ్‌బోర్డు సాధిస్తామని యాజమాన్యం దిగిరాకపోతే అన్ని సంఘాలను కలుపుకుని సమ్మె సైరన్ మోగిస్తామని కార్మిక వర్గం సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో ఏరియా బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్, ఆర్జీ-1 ఏరియా బ్రాంచి సెక్రటరీ ఎం.ఎల్లయ్య, ఎంవి రాంనర్సయ్య, ఎండిఎన్ బాబా, ఎస్‌కె సుభాని, మేకల ఈశ్వర్, ఆవుల నాగరాజు, గణపతి, అలీ, శంకర్‌రావు, సురేందర్, శ్రీను, వెంకటరమణ, యోహాన్, పాపారావు, భాస్కర్, రాజేష్ పాల్గొన్నారు.

# మణుగూరు మున్సిపాలిటీలో చెత్త సేకరణ పేరుతో అక్రమ వసూళ్లు

**- చెత్త సేకరణ దందా ఆపకపోతే బిజెపి పార్టీ ఆద్వర్యంలో ఆందోళన చేస్తాం**

**- భారతీయ జనతా పార్టీ నాయకులు లింగంపల్లి రమేష్**



మణుగూరు రూరల్,నవంబర్ 01 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీలో అధికారులు బినామి కాంట్రాక్టర్‌ను ఏర్పాటు చేసి చెత్త సేకరణ పేరుతో వ్యాపారుల,ప్రజల వద్ద నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని వెంటనే ఈ పన్నుల దందాను అపకపోతే భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపాలిటీ అధికారులు ఇష్టారాజ్యంగా ఇంటి పన్నులు వసూలు చేయడమే కాకుండా గత కొన్ని నెలలుగా చెత్త సేకరణకు కూడా ముక్కుపిండి డబ్బులు వసూలు చేయడం దారుణమన్నారు. పట్టణంలో పలు చోట్ల ఎక్కడ చేత అక్కడే పేరుకుపోయి కనిపిస్తోందని..నామమాత్రంగా మురికి నీటి కాలువలపై చెత్తా చెదారం తీసి ఆ చెత్తను తొలగించే విధానంలో పూర్తి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఉన్నతాధికారుల పర్యావేక్షణ లేకపోవడంతో తూతూమంత్రంగా పారిశుద్య పనులు చేస్తుండటంతో వీధుల్లో చెత్తచెదారం పేరుకుపోయి ప్రజలు రోగాలబారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే చెత్త సేకరణకు ప్రజల వద్ద నుంచి అక్రమ వసూలు అపకపోతే పార్టీ ఆద ర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

# అన్నమయ్య గృహ సాధనకు రధయాత్ర

అశ్వాపురం,నవంబర్01,ప్రభాతవార్త.




తిరుమల-తిరుపతిలో రోడ్డువిస్తరణ పనులలో భాగంగా 2007వ సంవత్సరంలో కూల్చేసిన తొలి వాగ్గేయకారుడు,పద కవితా పితామహుడు అన్నమయ్య ఇంటిని,మంటపాన్ని పున: ప్రతిష్టాంచాలని కోరుతూ అన్నమయ్య గృహ సాధన సమితి,జైభారత్ సంయుక్త ఆధ్వర్యంలో 11,50,000మంది భక్తుల విన్నపాలతో అన్నమయ్య గృహ సాధన చైతన్య రధయాత్ర చేపట్టారు.మంగళవారం రధయాత్ర భద్రాచలం వెళ్ళేక్రమంలో మొండికుంటలోని జైభారత్ సభ్యుడు సుభాని ఇంటివద్ద పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అన్నమయ్య కళాక్షేత్రం పీఠాధిపతులు విజయ శంకరసా ్వమి మాట్లాడుతూ తిరుమల కొండపై కూల్చేసిన అన్నమయ్య ఇంటిని,మండపాన్ని యధావిధిగా నిర్మించాలని,అంతర్వేదిలో మొదలైన రధయాత్ర ప్రముఖ పుణ్యక్షేత్రాలు తిరుగుతూ,సేకరించిన లక్షలాది మంది భక్తుల విన్నపాలతో తిరుమల తిరుపతి దేవస్థానం వారికి అందజేస్తామని, అన్నమయ్య ఇంటిని మండపాన్ని నిర్మించేంతవరకు తమ పోరాటం ఆగదని తెలిపారు. రధయాత్రలో అన్నమయ్య గృహసాధన సమితి ప్రధాన కార్యదర్శి గున్న లక్ష్మేశ్వర్,జైభారత్ జాతీయ కార్యదర్శి సత్యనారాయణ,తెలంగాణ బీసీ పోరాటవేదిక అధ్యక్ష,కార్యదర్శులు జి వెంకన్న,వీరన్న పాల్గొన్నారు.

# ఇల్లెందు ఏరియాలో 101 శాతం బొగ్గు ఉత్పత్తి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో అక్టోబర్ నెలలో 101 శాతం బొగ్గు ఉత్పత్తి చేసినట్లు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేము రాజు తెలిపారు. జీఎం కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్టోబర్-2022 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 4.59 లక్షల టన్నులకు గాను, 4.65 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 101 శాతంలో నిలిచిందన్నారు. అక్టోబర్ నెలలో 2.71 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, 0.79 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్‌సీహెచ్‌పి ద్వారా 1.24 లక్షల టన్నులు, మొత్తం 4.73 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేశామని తెలిపారు. అక్టోబర్ నెలలో 75 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేశామని జీఎం తెలిపారు. ఏప్రిల్ నెల నుంచి అక్టోబర్ వరకు నిర్దేశించిన 27 లక్షల టన్నుల ల్యాన్ని, 26.30 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసి 97 శాతంలో ఉన్నామని అన్నారు.
జేకే-5 ఓసీలో 101 ఎంఎం వర్షపాతం నమోదవ్వగా, కేవోసీ-2లో 130ఎంఎం వర్షపాతం నమోదు అయిందన్నారు. ఓబీ పనుల్లో జేకే-5 ఓసీ, కేవోసీ-2లు కలిపి 87 శాతం చేశారని వివరించారు. అధిక వర్షాలతో కొంత ఇబ్బంది ఏర్పడినా ఉత్పత్తి విషయంలో ఢోకా లేదని స్పష్టం చేశారు. అక్టోబర్ నెలలో ఏరియా నుంచి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను కూడా జీఎం వివరించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేయడం పట్ల సంబంధిత అధికారులు, ఉద్యోగులు, పర్యవేక్షకులను జీఎం అభినందించారు. విలేకరుల సమావేశంలో ఏజీఎం (ఐఈడి) ఎం.గిరిధరరావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఎంటి పర్సనల్ సాయిస్వరూప్‌లు పాల్గొన్నారు.

## హమాలల ఫెడరేషన్ రాష్ట్రప్రధాన కార్యదర్శిగా సారంగపాణి

**ఇల్లెందు, ప్రభాతవార్త :**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరులో జరిగిన తెలంగాణ ప్రగతిశీల హమాలి అండ్ మిల్ వర్కర్స్ ఫెడరేషన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర మూడో మహాసభలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నిజామాబాద్‌కు చెందిన ఎం.శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా ఇల్లెందుకు చెందిన కొక్కు సారంగపాణి, రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఇల్లెందుకు చెందిన పందిర్లపల్లి వీరన్న, గుండాలకు చెందిన యాసారపు వెంకన్నలు ఎన్నికయ్యారు.

## అమర వీరుల స్ఫూర్తిని కొనసాగించాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** పట్టణంలోని పగడాల వెంకన్న స్థూపం, సత్యనారాయణపురంలోని సాదినేని లక్ష్మయ్య స్థూపాల వద్ద అమరవీరుల వారోత్సవాల సందర్భంగా మంగళవారం న్యూడెమోక్రసీ జెండాలను ఆవిష్కరించింది. బి.రాంసింగ్ మాట్లాడుతూ భూమి, భుక్తి, విముక్తికోసం తమ అమూల్యమైన ప్రాణాలు అర్పించారని, వారి ఆశయసాధనకోసం క్రియాశీలమైన ఉద్యమాల ద్వారా ప్రజలకు దోపిడీ వర్గాల, భూర్జువా పాలక వర్గాల నుంచి కాపాడాల్సిన బాధ్యత విప్లవకారులపై ఉందని అన్నారు. కార్యక్రమంలో కె.వెంకయ్య, కొండపల్లి శ్రీను, మోకాళ్ల రమేష్‌మంద లక్ష్మినారాయణ, వెంకన్న, శ్రీను, చారి పాల్గొన్నారు.

## విద్యార్థులలో కనీస సామర్థ్యాలను పెంపొందించాలి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు విద్యార్థుల్లో కనీస సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా అకాడమిక్ కోఆర్డినేటర్ నాగరాజశేఖర్, జిల్లా సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ సైదులు అన్నారు. మంగళవారం ఇల్లెందు మండలం సుభాష్‌నగర్ ప్రాథమిక పాఠశాలను వారు ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులకు కనీస సామర్థ్యాలు లేకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ, బోధనను మెరుగు పరచుకొని విద్యార్థులలో భాషా, గణితంలో కనీస సామర్థ్యాల సాధనకు అంకిత భావంతో పని చేయాలని వారు సూచించారు.

## పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై దాడి అమానుషం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** రైతుబంధు సమితి రాష్ట్ర చైర్మన్, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై బీజేపీ గుండాల దాడిని ఖండిస్తున్నట్లు టీఆర్‌ఎస్ పార్టీ ఇల్లెందు పట్టణ ఇన్‌ఛార్జి యలమద్ది రవి తెలిపారు. మునుగోడు ఎన్నికల్లో మునుగోడు మండలం పలివెల గ్రామ ఇన్‌ఛార్జిగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శాంతియుతంగా ప్రచారం నిర్వహిస్తున్నటు వంటి టీఆర్‌ఎస్ నాయకులపై బీజేపీ గుండాలు ఓటమి భయంతో దాడి చేయడం హేయమైన చర్యగా భావిస్తూ మూడో తేదీన జరిగే ఎన్నికల్లో టీఆర్‌ఎస్ అభ్యర్థి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి గెలుపు ఖాయమన్నారు. బిజెపి ఓటమి స్పష్టంగా తెలిసే ఈ విధంగా దాడులు పాల్పడుతున్నారన్నారు.

## ఆశా కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ




**టేకులపల్లి (ఇల్లెందు), ప్రభాతవార్త :** ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యము, వెల్నెస్ సెంటర్స్ కార్యక్రమంలో భాగంగా వృద్ధాప్యం అవసాన దశలో ఉన్న దీర్ఘకాలిక వ్యాధులు, ప్రమాదంలో చికిత్స పొందుతూ మంచానికే పరిమితమైన అభాగ్యులకు మానసిక రోగులకు సాంత్వన చేకూర్చడంలో భాగంగా టేకులపల్లి మండలం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశా కార్యకర్తలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. మూడు రోజుల పాటు ఇచ్చే శిక్షణకు జిల్లా ప్రజా ఆరోగ్య అధికారిని డీపీహెచ్ఎన్ అన్న మేరి హాజరై మాట్లాడారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో రోగులకు ఆశా కార్యకర్తల ద్వారా అవసాన దశలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని కావాల్సిన సాంత్వన ఆత్మీయ స్పర్శని అంతిమ దశలో నేనున్నాను అని మానసిక ధైర్యాన్ని కలిగించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలను త్వరగా రిజిస్టర్ చేసి వారికి కావాల్సిన పరీక్షలు అన్ని చేయించి ప్రమాదకరమైన గర్భిణీలను గుర్తించి వారికి ప్రత్యేక చికిత్సలు అందజేయాలని అదేవిధంగా రక్తహీనతతో ఉన్న వారికి ప్రత్యేక అదనపు పోషకాహారం తీసుకునే విధంగా ప్రోత్సహించాలని కోరారు. కార్యక్రమంలో పాలియేటీవ్ కేర్ శిక్షకులు అమరావతి, చిట్టెమ్మ, లెప్రసీ అధికారి గన్యా, సబ్ యూనిట్ అధికారి హరికృష్ణ, సపర్వైజర్లు గుజ్జు విజయ, వీసం శకుంతల, పోరండ్ల శ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## అమరవీరుల ఆశయ సాధనకు పోరాడుదాం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** భూమికోసం, భుక్తి కోసం, దేశ విముక్తి కోసం అసువులు బాసిన అమరవీరుల ఆశయ సాధనకై పోరాడాలని న్యూడెమోక్రసీ ఇల్లెందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి కొక్కు సారంగపాణిలు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణం బస్టాండ్ సెంటర్లోని పగడాల వెంకన్న స్తూపం, కరెంటాఫీస్ ఏరియాలోని బొర్రా వీరస్వామి స్తూపం, సీఎస్పీబస్తీలోని దండు మైసయ్య స్తూపాల వద్ద జెండాలు ఆవిష్కరించారు. పీడిత ప్రజల విముక్తికై నూతన ప్రజాస్వామిక విప్లవ సాధనకై ప్రతిఘటనోద్యమ మార్గంలో పనిచేస్తున్న క్రమంలో ఎంతో మంది నాయకులు కార్యకర్తలు తమ విలువైన ప్రాణాలను తృణపాయంగా అర్పించారని కొనియాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయని విమర్శించారు. పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా అమరవీరుల స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎదులాపురం గోపాలరావు, రామిశెట్టి నరసింహారావు, డి.మోహన్‌రావు, బొగ్గారపు రాజు, భూక్యా మంగ్యా, రాసాల లింగం, ఎస్.ప్రసాద్, దొంతు వాసు, మోర వెంకటేశ్వర్లు, కాట్రగడ్డ నాగేశ్వరరావు, రషీద్, చిరంజీవి, సలీం, శ్యామ్, భిక్షపతి పాల్గొన్నారు.

## జేకే-5 ఓసీని సందర్శించిన సేఫ్టీ జీఎం



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలోని జేకే-5 ఓపెన్‌కాస్ట్‌ను మంగళవారం కొత్తగూడెం రీజియన్ సేఫ్టీ జీఎం కుమారస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా క్వారీలోని స్లయిడ్ బెంచ్, ఏరియా, కోల్‌బెంచ్, వర్కింగ్ ఏరియాలను తనిఖీ చేసి ముఖ్యంగా పాటించాల్సిన రక్షణ సూత్రాలపై తగు సూచనలు చేశారు. ఎల్లప్పుడూ విధిగా రక్షణ సూత్రాలు పాటిస్తూ పనిలో ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా ప్రాజెక్టు అధికారి బొల్లం వెంకటేశ్వర్లు, గని మేనేజర్ పి.పూర్ణచందర్, జనరల్ షిఫ్ట్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న ఇల్లెందు సీఐ



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఇల్లెందు పట్టణంలోని చెరువు కట్ట ప్రాంతానికి చెందిన విద్యాసాగర్ అనే యువకుడు కాలేయ వ్యాధితో బాధపడుతున్న విషయం సలీం ద్వారా తెలుసుకున్న ఇల్లెందు సీఐ బానోత్ రాజు మంగళవారం అతనికి ఆర్థిక సహాయం చేశారు. విద్యాసాగర్ ఇంటికి వెళ్లి సీఐ రాజు రూ.5 వేల నగదును వైద్య ఖర్చులకు అందించారు. ఆపదలో ఉన్న వారికి తోచినంత సహాయం చేసి వారి కుటుంబాల్లో వెలుగు నింపాలని తన కోరిక అని అన్నారు. కార్యక్రమంలో రాకేష్, మహేందర్‌లు పాల్గొన్నారు.

## ప్రతిఘటన పోరాటాలు నిర్మించడమే అమరులకు నివాళి



*గుండాల, నవంబరు 1 ప్రభాతవార్త :*
భూమికోసం భుక్తి కోసం, పేదప్రజల విముక్తి కోసం పోరాటాలుచేస్తూ ఎందరో ప్రాణాలు అర్పించారని ప్రతిఘటన పోరాటాలు నిర్మించడమే అమరులకు అర్పించే ఘణ నివాళి అని న్యూడెమొక్రసీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, ఎంపిపి ముక్తి సత్యం, సర్పంచ్ కోరం సీతారాములు అన్నారు. రోళ్ళగడ్డ గ్రామంలో మంగళవారం ప్రదాన రహదారి గుండా లింగన్న స్థూపం వరకు ర్యాలీ నిర్వహించి ఘణంగా నివాళ్ళు అర్పించారు. ప్రజా పోరాటంలో చార్ ముజుందార్, చంద్ర పుల్లారెడ్డి, దేవులపల్లి వెంకటేశ్వరరావు, బత్తుల వెంకటేశ్వరరావు, తరిమెళ్ళ నాగిరెడ్డి, పైలవాసుదేవరావు, గడ్డం వెంకట్రామయ్య, బాటన్న, లింగన్న, ఎల్లన్న కాచనపల్లి, ముస్కి అమర వీరుల మార్గంలో నడవడమే వాళ్ళకు అర్పించే ఘణ నివాళి అన్నారు. దేశంలో బిజేపీ, అర్ఎస్ఎస్ మతోన్మాదం పేరుతో ముస్లింలు, క్రైస్తవులు, దళితులపై దాడులు పెరుగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. ప్రతిఘటన ఉద్యమాలు నిర్మించడమే మన ముందు ఉన్న లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సబ్‌డివిజన్ కార్యదర్శి నరేశ్, పర్షక రవి, వై వెంకన్న, పూనెం రంగన్న, గడ్డం లాలయ్య, అజ్‌గర్, ఈసం కృష్ణ, పెంటన్న, బాబు, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 7న శివాలయంలో సహస్ర దీపాలంకరణ

*కామేపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*



కామేపల్లి బాల త్రిపుర సుందరి ఇష్ట కామేశ్వరి స్వామి దేవాలయంలో కార్తీకమాసంను పురస్కరించుకొని ఈ నెల 3నుంచి ఏకాదశి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు గొట్టుపర్తి శివాజీ మంగళవారం తెలిపారు. 3వ,తేదీన శివాలయంలో శివనామ ఏకాహం, 4న, రామానామ ఏకాహం,అదే విధంగా 5న రామకృష్ణాపురం సువర్చల సహిత అభయాంజనేయస్వామి దేవాలయంలో రామనామం, 6న షీర్డీ సాయిబాబా మందిరంలో సాయి నామ ఏకాహం జరుగుతాయని, 7వ,తేదీన సాయంత్రం శివాలయంలో 1008 సహస్ర దీపాలంకరణ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## ప్రహరీ నిర్మాణ పనులకు శ్రీకారం



*కామేపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*
కామేపల్లి పంచాయతీ పరిధిలోని గోపాలపురం అంగన్‌వాడి కేంద్రం ప్రహరీ నిర్మాణ పనులకు వైఎస్ ఎంపిపి అజ్మీర విజయలక్ష్మీ,సర్పంచ్ అజ్మీరా రామదాసునాయక్ మంగళవారం శ్రీకారం చుట్టారు.మండల ప్రజాపరిషత్ నిధులు రూ. 2లక్షలతో నిర్మించనున్న ప్రహరీ నిర్మాణ పనులను వారు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంద్ర అనిల్‌కుమార్,బిఆర్ఎస్ మండల నాయకులు అజ్మీరా రాజునాయక్,గ్రామస్తులు,రామళ్ల రాంమూర్తి,అంగన్‌వాడి టీచర్ వై.జ్ఞానమ్మ,పిల్లలు,వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకోవాలి

*కామేపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*
గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారంను విధిగా తీసుకోవాలని సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ కోరారు.కామేపల్లి మండలం ముచ్చర్ల అంగన్‌వాడి కేంద్రంలో మంగళవారం నిర్వహించినఏఎల్ఎంసి కమిటి సమావేశంలో ఆమె పాల్గొని ప్రసంగించారు.ఐసిడిఎస్ సేవలను తల్లులు,పిల్లలు,గర్భిణీలు వినియోగించుకోవాలని అన్నారు.అంగన్‌వాడి కేంద్రం లోనే గర్భిణీ మహిళలు భోజనం చేయాలని అన్నారు.ఆరోగ్యఅభివృద్ధికి పౌష్టికాహారం తీసుకోవడం ఎంతో మంచిదన్నారు.ఈ సమావేశంలో అంగన్‌వాడి టీచర్ ఆదిలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.తొలుత సర్పంచ్ లూసీ ప్రభుత్వం సరాఫరా చేసిన కోడిగుడ్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

## ట్రాక్టర్ నడ్రైవర్‌లకు లైసెన్స్ తప్పనిసరి




*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త:*
ప్రతీ ట్రాక్టర్ డ్రైవర్‌కి లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని వినాయకపురం ట్రాక్టర్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు ఉప్పల సతీష్ సూచించారు. మంగళవారం గ్రామంలో నూతన యూనియన్ ఏర్పాటు చేసుకోగా అధ్యక్షునిగా ఉప్పల సతీష్, ఉపాధ్యక్షునిగా తమ్మిశెట్టి శ్రీనులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ నూతన కార్యవర్గంలో 36 మంది సభ్యులము ఉన్నామని అందరికి పొదుపు నిమిత్తం యూనియన్ తరపున జాయింట్ బ్యాంక్ ఖాతా ఓపెన్ చేస్తామన్నారు. ఈ నగదును యూనియన్‌లో కార్యవర్గ సభ్యులకు ఏదైనా ప్రమాదం జరిగినచో వినియోగిస్తామన్నారు. ఇదే క్రమంలో ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం లైసెన్సులు ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పలు చెరువులలో చేప పిల్లల విడుదల



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో మండలంలోని పలు చెరువులలో 10,58,820 చేప పిల్లలను మండల ప్రజాప్రతినిధులు, అధికారుల చేతుల మీదుగా వదలడం జరిగింది. మండలంలోని పట్టణ సమీప అంకమ్మ చెరువు, అనంతారం ఊర చెరువు, ఆసుపాక కోతుల వాగు ప్రాజెక్టు, లోతువాగు చెరువు, పెదవాగు ప్రాజెక్టు, గాండ్లగూడెం రాల్లవాగు ప్రాజెక్టు, తిరుమలకుంట బోగందాని చెరువు, దబ్బతోగు ప్రాజెక్టులలో బొచ్చు, రోహు, మ్రిగాల రకాలకు చెందిన చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మత్స్యకార్యుల ఆర్థిక అభివృద్ధి కోసం 100శాతం రాయతీతో చేప పిల్లలను ప్రతీ ఏడాది ఉచితంగా అందించడం జరుగుతుందని అన్నారు. వీటిని మత్స్యకారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, సర్పంచ్‌లు, మత్స్యకార సొసైటీ, శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఆంజనేయ స్వామి దేవాలయంలో విశేష పూజలు

*అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:*



కార్తీక మాస పర్వదినాలను పురస్కరించుకొని మండల పరిధిలోని అంకమ్మ చెరువు కట్టపై వేంచేసి ఉన్న భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఉదయం నుండి విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి పలు రకాల ద్రవ్యాలతో అభిషేకాలు, తమల పాకులతో పూజలు జరిపారు. చుట్టపక్కల ప్రాంతాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## సిసి రోడ్డు పనులకు భూమిపూజ



*అశ్వారావుపేట రూరల్, నవంబర్ 1 ప్రభాతవార్త:*
ధిలోని గుర్రాలచెరువు గ్రామ పంచాయతీలో రూ. 5.10లక్షల వ్యయంతో మంజూరైన ఈ రోడ్డు పనులను ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు ప్రత్యేక చొరవతో సిసి రోడ్డు మంజూరి కావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి నండ్రు జయభారతి, సర్పంచ్ దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.




## పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి



*దమ్మపేట, నవంబర్ 1 ప్రభాతవార్త:*
దమ్మపేట పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళి అర్పించారు. పొట్టిశ్రీరాములు జయంతి పురష్కరించుకొని స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్‌లో గల ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేశారని అన్నారు. ఆయన జీవితాన్ని ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ నాయకులు పసుమర్తి రామభద్రరావు, అత్తులూరి వెంకట రామారావు, పసుమర్తి సత్యనారాయణ, పసుమర్తి సోమేశ్వరావు, కౌవుతా శ్రీరామచంద్రమూర్తి, దారా మురళి పాల్గొన్నారు.

## బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థులకు ప్రభాకరాచార్యుల రచన

*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త:*



బాసర ట్రిపుల్ ఐటి విద్యార్థుల కోసం ప్రచురించిన గ్రంథంలో అశ్వారావుపేట సిఆర్‌పి, సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు రచించిన కాళికాంబసప్తశతిలో మనస్సు అనే రచనకు స్థానం లభించింది. విశ్వవిద్యాలయ విద్యార్థుల కోసం తెలుగు శాఖాధ్యక్షులు బి విజయకుమార్ సంపాదకత్వంలో వ్యాసవాహిని పేరుతో ముద్రించిన పరిశోధనా గ్రంథం విద్యార్థులకు పరిశోధనాజజ్ఞాసను పెంచే విధంగా ఉందని విశ్వవిద్యాలయ డైరెక్టర్ ఆచార్య పి సతీష్‌కుమార్ అభిప్రాయపడ్డారు. ప్రభాకరాచార్యులకు ఈ అవకాశం లభించడం పట్ల ఎంఇఒ కృష్ణయ్య, కాంప్లెక్స్ హెచ్ఎం నర్సింహారావు, ఉపాధ్యాయులు, సిఆర్‌పిలు అభినందనలు తెలిపారు.

## అమరుల ఆశయ సాధనకు కృషిచేయాలి



*అశ్వారావుపేట టౌన్, నవంబర్ 1 ప్రభాతవార్త:*
అమరవీరుల ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులు గోకినేపల్లి ప్రభాకర్ పిలుపు నిచ్చారు. మంగళవారం మండలంలోని రంగాపురం గ్రామంలో సర్పంచ్ గోవిందు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ దేశంలో అనేక సమరశీల ప్రజాస్వామ్య పోరాటాలు నిర్వహించడం జరిగిందని ఈ క్రమంలో వేలాది మంది విప్లవ కారులు తమ విలువైన ప్రాణాలు త్యాగం చేశారన్నారు. వారిని స్మరించుకుంటూ నేటి నుండి 7వ తేదీ వరకూ వారం రోజుల పాటు సంస్మరణ సభలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. విప్లవోద్యమంలో అమరులైన వారి బాటలో ప్రయాణించి వారి ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో కె కల్లయ్య, వి బుచ్చిరాజు, వెంకటేశు, శంకర్, ముత్యాలు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను అమలుచేయాలి





**కారేపల్లి, నవంబర్ 1, ప్రబాతవార్త**

ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలుచేయాలని తెలంగాణ లంబాడా సేవా సమితి నాయకులు బూక్యా సంజీవ్‌నాయక్ అన్నారు. సింగరేణి మండలం బీక్యాతండా సమీపంలో గల తిరుపతమ్మ గుడి వద్ద మంగళవారం టిఎల్ ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఆంగోతు రవినాయక్ అధ్యక్షతన ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ కమిటిల ఏర్పాటు, సంబందిత నాయకులకు నియామక పత్రాలను అందజేసారు. ఈ నెల 20న కోదాడలో జరగనున్న తెలంగాణ లంబాడా సేవాసమితి ఆద్వర్యంలో జరిగే బహిరంగ సబకు సంబందించి కరపత్రాలను విడుదల చేసారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జాతి ఔన్నత్యానికి గిరిజన బిడ్డలు ఏ పార్టీలో పనిచేసినా పాటుపడాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పదిశాతం రిజర్వేషన్ అమలుకు ఆమోదం తెలపటం అభినందనీయమన్నారు. గిరిజన తండాల సమస్యలను గుర్తించి ప్రత్యేక పంచాయతీలు ఏర్పాటుచేయడంతో నేడు ఆ గ్రామాలలో మౌలిక సదుపాయాలు అందుతున్నాయన్నారు. జీవో 317ను సవరించి జివో 3ను పునరుద్దరించాలన్నారు. పేద గిరిజన కుటుంబాలకు ఐదెకరాల భూమిని పంపిణీ చేయడంతోపాటు పిబ్రవరి 15న సేవాలాల్ మహారాజ్ జన్మదినాన్ని సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేసారు. జ్వారాబోలి బాషను బారతరాజా ్యంగంలో 8వ షెడ్యూల్‌లో చేర్చాలని అన్నారు. అన్ని జాతులకు సంబందించి నాయకులు ముఖ్యమంత్రి, ఇతర పదవులు చేపట్టారని, లంబాడా జాతి నుండి కూడా అవకాశాలు లభిస్తే ఆ పదవులను నిర్వహించే విధంగా నాయకులుగా తయారు కావాలని యువకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఆర్ ఎస్ రాష్ట్ర అద్యక్షులు బాదావత్ సైదులు నాయక్, మండల నాయకులు ఆంగోతు రవినాయక్, మండల మహిళా అద్యక్షురాలు బానోతు ఉష,ప్రదాన కార్యదర్శి భూక్యా రాంకీ, మండల ఉపాధ్యక్షులు గుగులోతు నరేష్, బూక్యా అశోక్‌కుమార్, బానోతు కల్యాణ్ పాల్గొన్నారు,

# అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలి



**కారేపల్లి, నవంబర్ 1, ప్రబాతవార్త**

ప్రజా ఉద్యమాలలో మమేకమై తమ ప్రాణాలను కోల్పోయిన అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలని ఎన్డీ మండల కార్యదర్శి గుగులోతు తేజానాయక్ అన్నారు. సింగరేణి మండలం మాదారంలో ఎన్డీ చంద్రన్న వర్గం ఆధ్వర్యంలో మంగళవారం రావుల నాగేశ్వరరావు అధ్యక్షతన అమరవీరుల సంస ్మరణ సబ నిర్వహించారు. ఈ సభలో మండల కార్యదర్శి మాట్లాడుతూ ప్రజా పోరాటాలలో పాల్గొంటూ అమరులైన బిక్కుమియా, తుమ్మలపల్లి హన్మంతరావులు చూపిన ఉద్యమబాట నేడు ఎన్డీ కార్యకర్తలకు మార్గదర్శకంగా మారిందన్నారు. బయ్యారం జోనల్ కమిటి సభ్యులుగా ఇరువురు ఆనాడు గ్రామాలలో చేపట్టిన ఉద్యమాల ఫలితంగా ఎన్నో సమస్యలను పరిష్కరించారన్నారు. పేద ప్రజలకు మాదారం చెరువు శిఖం భూములను పంచటంతోపాటు జమాళ్లపల్లి, పోలంపల్లి గ్రామాలలో పోడుభూముల సాగుదారులకు మద్దతు తెలుపుతూ కీలక పాత్ర పోషించారన్నారు. పేద ప్రజల సమస్యలను ప్రబుత్వం దృష్టికి తీసుకెళ్లటంలో ఎన్డీ పార్టీ అండగా ఉంటుందన్నారు. నేడు పాలక ప్రబుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పలితంగా సామాన్య, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్దికంగా పెనుభారం పడిందన్నారు. బిజెపి, తెరాస ప్రబుత్వాలు రెండు ఒకే తానులో ముక్కలని విమర్శించారు. ఈ కార ్యక్రమంలో దారావత్ సక్రునాయక్, ఈసం శ్రీనివాస్, కల్తీ రామారావు, ముక్తి రాజేష్, రెడ్డిమళ్ల రాములు, వెంకన్న,సురేష్, రావుల యాదగిరి పాల్గొన్నారు.

# నేడు కలెక్టరేట్ ఎదుట రైతు ధర్నాకు తరలిరండి




**వైరా,నవంబర్01,ప్రభాతవార్త:**

పత్తి క్వింటాకు రూ.12వేలు మద్దతఉ ధర నిర్ణయించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా(సిసిఐ) ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని, కోతులను నియంత్రించి పంటలను రక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు కోరారు. మంగళవారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో మల్లెంపాటి రామారావు అధ్యక్షతన జరిగిన తెలంగాణ రైతు సంఘం సమావేశంలో రాంబాబు మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో పత్తి పంట సాగు, దిగుబడి తగ్గిపోయిన భారతదేశంలో మాత్రం పత్తి ధర పెరుగుదల లేదని అన్నారు. పత్తి పంట సాగు ఖర్చుల విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పత్తి పంట మద్దతు ధర క్వింటాకు రూ.12వేలు ప్రకటించి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర పెంపుదల చేసి రైతు ఆత్మహత్యలు నివారించాలని, కోతుల వలన వేలాది ఎకరాల్లో పంటలు ధ్వంసం జరుగుతుందని, కోతులను నియంత్రించి పంటలను రక్షించాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట రైతుల నిరసన కార్యక్రమం రైతులు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యులు వనమా చిన్న సత్యనారాయణ, మండల కార్యదర్శి కిలారు శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు మేడా శరబంధి, కురుగుంట్ల శ్రీనివాసరావు, పైడిపల్లి సాంబశివరావు, హరి వెంకటేశ్వరరావు, వాసిరెడ్డి విద్యాసాగర్‌రావు, సంక్రాంతి నర్స య్య, గొల్లపూడి ప్రకాశరావు, పారుపల్లి శ్రీనాథ్, కామినేని రవి, సంక్రాంతి పురుషోత్తం, ద్రోణాదుల నాగేశ్వరరావు, దేవభక్తిని నర్సి ంహారావు, కిన్నెర నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాయామ గ్రౌండ్ శుభ్రం చేయించిన ఎస్సై వీరప్రసాద్



**వైరా,నవంబర్01,ప్రభాతవార్త:**

ఇటీవల ప్రిలిమినరీ పరీక్షల్లో ఎంపికైన పోలీస్ ఉద్యోగాలకు శిక్షణ పొందుతున్న వారి సౌకర్యార్థం స్తానిక ఎస్సై శాఖమూరి వీరప్రసాద్ ప్రత్యేక చొరవ చూపారు. మంగళవారం స్తానిక పాత శ్రీనికేతన్ పామాయిల్ తోట ప్రక్కన లగల స్థలంలో పలువురు వాకర్లు వ్యాయామం చేస్తుంటారు. అయితే పోలీస్ ఉద్యోగాలు నిర్వహించే ఈవెంట్లలో ఉత్తీర్ణత పొందేందుకు అత్యధిక సంఖ్యలో విద్యార్థులు ఆ స్థలంలో ఎవరికి వారే స్వీయ శిక్షణ పొందుతున్నారు. గ్రౌండ్ నిండా పిచ్చి మొక్కలు ఉండి వారికి అసౌకర్యంగా ఉండటం గమనించిన వైరా ఎస్సై వీరప్రసాద్ ప్రత్యేక చొరవ చూపి డోజర్‌ను రప్పించి గ్రౌండ్ నిండా ఉన్న పిచ్చి మొక్కలను శుభ్రం చేయించారు. అనంతరం పోలీస్ ఉద్యోగానికి శిక్షణ పొందుతున్న వారందరికీ పలు సూచనలు సలహాలు చేశారు. శిక్షణ పొందే విద్యార్థులు అడిగిన పలు సందేహాలను నివృత్తి చేశారు. ఉద్యోగం సంపాదించుటకు ఇదే మంచి సమయం అని, ప్రతి కుటుంబాలు ఉన్నతంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




## విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దు



**కారేపల్లి, నవంబర్ 1, ప్రబాతవార్త**

గ్రామీణ ప్రాంతాలలో ఆశ కార్యకర్తలు విధులు సక్రమంగా నిర్వర్తిస్తూ బాద్యతాయుతంగా నడుచుకోవాలని మండల వైద్యాదికారి యాసా హన్మంతరావు అన్నారు. మండల పిహెచ్‌సిలో మంగళవారం నిర్వహించిన ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిద గ్రామాల నుండి వచ్చిన ఆరోగ్య,ఆశా కార్యకర్తలతో సమీక్ష నిర్వహించారు. పల్లెదవాఖానాల్లో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలు తమ విధి నిర్వహణలో గల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రాధమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే గర్బిణీలకు సంబందించి ప్రసవం అయిన కేసుల వివరాలను ఎప్పటికపుడు పొందుపరచాలన్నారు. పల్లె దవాఖానాల్లో పనిచేస్తున్న డాక్టర్లు సమయపాలనను పాటిస్తూ ప్రజలకు వైద్యసేవలందించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకున్న ఫలితంగా నేడు వ్యాధుల నివారణలో సఫలీకృతం అయినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఎంఎస్ఓ సుదారాణి, సూర ్యం,పద్మ, పల్లెదవాఖానా వైద్యులు సురేష్,రేవంత్,రంజిత్,తేజస్విని పాల్గొన్నారు.

## రహదారుల మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపాం

**కారేపల్లి, నవంబర్ 1, ప్రబాతవార్త**



మండలంలోని పలు ప్రధాన రహదారి మార్గాల్లో తాత్కాలిక మరమ్మత్తులకు సంబందించి ప్రతిపాదనలు పంపినట్లు రహదారుల, భవనాల శాఖ డిఇ దేవిక అన్నారు. ఎంపిడివో కార్యాలయంలో మంగళవారం ఆమె మాట్లాడుతూ కారేపల్లి-మాదారం రహదారి మార్గంలో తులస్యాతండా వద్ద రహదారి మార్గం తాత్కాలిక మరమ్మత్తులకు ప్రతిపాదనలు పంపామన్నారు. వర్షాకాలంలో వాహనాలకు ఇబ్బంది కలుగుతుండటంతో తాత్కాలికంగా వరద నీరు పోయేలా పనులు నిర్వహించినట్లు చెప్పారు. అదేవిధంగా ఇల్లందు-కారేపల్లి ప్రధాన రహ దారి మార్గంలో 5 ప్రాంతాలను గుర్తించి అక్కడ మరమ్మత్తులు చేపట్టేందుకు జిల్లా అధికారులకు తెలిపామన్నారు. కాగా రహదారులకు సంబందించి ఎంపిడివో చంద్రశేఖర్‌తోపాటు స్తానిక పంచాయతీల సహకారంతో వాటిని పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## హోటల్ చిరు వ్యాపారి పుల్లయ్య మృతి

**వైరారూరల్,నవంబర్01,ప్రభాతవార్త:**



మండల పరిధిలోని పాలడుగు గ్రామానికఇ చెందిన హోటల్ చిరు వ్యాపారి కట్టా పుల్లయ్య మెదడు సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందారు. సుమారు 45 ఏళ్ళుగా పుల్లయ్య టిఫెన్ సెక్షన్ హోటల్ నడుపుతూ పాలడుగు పరిసర గ్రామాల ప్రజలకు సుపరిచితుడు. అంతేకాక కాంగ్రేస్ పార్టీలోను పుల్లయ్య క్రియాశీలక సభ్యుడు. మృతుడు పుల్లయ్య భార్య లక్ష్మీ, గోపి, సాయి అనే ఇద్దరు కుమారులు, పార్వతి అనే కుమార్తె ఉన్నారు. పుల్లయ్య హఠాన్మరణం పట్ల పలువురు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పార్టీలకు అతీతంగా ప్రముఖులు పుల్లయ్య పార్థివదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంపొందించండి



**కామేపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:**

నవజాత శిశువుల సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని డాక్టర్లు రచ్చ శ్రావణ్‌కుమార్, వి.స్రవంతి, ఆరోగ్య విస్తరణాధికారి బి.దూప్‌సింగ్ ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బందిని మంగళవారం కోరారు.కామేపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయిలో నిర్వహించిన ఆశా డే కార్యక్రమంలో పాల్గొన్న సిబ్బందిని ఉద్దేశించి వారు ప్రసంగించారు.గర్భిణీల నమోదు ప్రక్రియను సమగ్రంగా నిర్వహించాలని, పీహెచ్‌సీలో సాధారణ ప్రసవాల సంఖ్యను మరీంతగా పెంపొందించేందుకు గర్భిణీ మహిళలకు అవగాహన కల్పించి చైతన్య పరచాలని కోరారు.నిర్ధేశించిన లక్ష్యాలను అధిగమించి సిబ్బంది ఆదర్శంగా నిలవాలన్నారు.రోగులు,ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించి వృత్తికే వన్నె తెవాలని ,తద్వారా అందరి మనన్నలను చూరగొని ఆదర్శంగా నిలవాలని కోరారు.ఈ సమావేశంలో పీహెచ్‌ఎస్ కళావతి, హెల్త్ సూపర్‌వైజర్ ఎం.రాజు, పల్లె దవాఖాన వైద్యులు, ఏఎన్ఎంలు ఉష, టీ.తులసి, ఎస్.రమాదేవి, చిన్ని, అరుణ, సక్కుబాయి, రేణుకరాణి, హెల్త్ అసిస్టెంట్లు జి.తిరుమలయ్య, వి.సుధాకర్, జి. రాంబాబు, విరాజశేఖర్, మండల పరిధిలోని ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## విజయ పాల డైరీలో ప్రమాదం
### యాసిడ్ పేలి ఒకరికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం కొత్త లింగాల విజయ పాల డైరీలో మంగళవారం జరిగిన ప్రమాదంలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు.అందుకు సంబంధించిన వివరాలు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.పులి నాగేశ్వరరావు డైరీలో ట్యాంక్‌ను శుభ్రం చేస్తుండగా ఆకస్మికంగా యాసిడ్ పేలి తీవ్రంగా గాయపడ్డారు.దీంతో అతనిని చికిత్స నిమిత్తం కుటుంబీకులు ఖమ్మం వైద్యశాలకు తరలించగా అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ హాస్పిటల్‌కు తరలించారు.కాగా డైరీలో పనిచేస్తూ యాసిడ్ పేలిన సంఘటనలో తీవ్రంగా గాయపడిన నాగేశ్వరరావుకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, బాధిత కటుంబాన్ని అన్నివిధాలుగా ఆదుకోవాలని విజయ పాల డైరీ అధికారులను గ్రామ పెద్దలు పగిడిపల్లి ప్రభాకర్, హెచ్చు బ్రహ్మం తదితరులు కోరారు.

## ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి



**అన్నపురెడ్డిపల్లి, నవంబరు 01, ప్రభాతవార్త**

మండల పరిధిలోని యర్రగుంట ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి దయానంద స్వామి మంగళవార ంఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యశాలలోని వార్డులను, మందులను, రిజిస్టర్లను పరిశీలించారు. రోగుల వివరాలుఅడిగి తెలుసుకుని వైద్యశాలలో ప్రసవం చేయించుకున్న మహిళకు కే.సి.ఆర్ కిట్‌ను అందజేసి వైద్యశాలలో అందుతున్న సేవలపై ఆరాతీశారు. అక్టోబరు నెలలో ఆరోగ్య కేంద్రంలో 7 ప్రసవాలు జరిగాయని తెలుసుకునివైద్యాధికారి ప్రియాంకను అభినందించారు. అనంతరం వైద్య సిబ్బంది, ఆశాలతో సమావేశమై గ్రామాలలో వైద్యసేవలను ప్రతి ఒక్కరికీ అందించాలని, ప్రసవాల సంఖ్య పెరిగేలా చూడాలని కోరారు. గర్భిణీలకు ప్రభుత్వంకల్పిస్తున్న వైద్య సేవలు, వసతులపై అవగాహన కల్పించాలన్నారు.

## యుటిఎఫ్ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 1**

ఖమ్మం జిల్లా యుటిఎఫ్ 5వ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ తల్లాడలోని బాలభారతి పాఠశాలలో జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కోటగిరి ప్రవీణ్, కోటగిరి రాధ, టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి పారుపల్లి నాగేశ్వర్‌రావు, జిల్లా కార్యదర్శులు ఎస్‌కె రంజాన్, కె శ్రీకాంత్, వర్మ, శరత్‌బాబు, రెడ్డమ్ కిష్టారెడ్డిలు మాట్లాడుతూ ఈనెల 20న వైరాలో తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు విద్యా రంగ పరిరక్షణకు కృషి చేస్తున్న ఈ జిల్లా మహా సభలకు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## మండలంలో చేపపిల్లలు పంపిణీ



**తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 1**

మత్స్యశాఖ ఆద్వర్యంలో చేపపిల్లలను ఎంపిపి దొడ్డా శ్రీను సర్పంచ్‌లకు అందజేసారు సోమవారం మండల పరిషత్ కార్యాలయ సమీపంలో జరిగిన కార్యక్రమంలో జడ్పిటిసి దిరిశాల ప్రమీల, తాహశీల్దార్ గంటా శ్రీలత,ఎంపివో కొండపల్లి శ్రీదేవి, ఎంపిడిఓ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు. చేపపిల్లల పంపిణీ ద్వారా పంచాయతీలు ఆర్దికంగా అభివృద్ధి సాదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు వి అలేఖ్య, బండారి ఏడుకొండలు, ఎంపిటిసి మోహన్, పాల్గొన్నారు

## పొంగులేటి పరామర్శ



**తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 1**

మండల పరిధిలోని తెలగవరంలో ఇటీవల నున్నా వరమ్మ మృతి చెందిగా వారి కుటుంబసభ్యులను మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు ఆమె కుమారుడు ప్రదీప్‌ను పరామర్శించిన అనంతరం చిత్రపటానికి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంటు యనమద్ది వెంకటేశ్వర్లు, జిల్లానాయకులు పూనాటి వెంకటేశ్వరరావు, నాయకులు మట్టా దయానంద్, పిడమర్తి రవి, సర్పంచ్ కొమ్మినేని విద్యాసాగర్, ప్రభాకర్‌రావు, అనుమోలు బుద్దిసాగర్, తూము వెంకటేశ్వరరావు, నరసింహారావు, హైకోర్టులో ప్రభుత్వ న్యాయ వాది నల్లమోతు రాము, సచివాలయం ప్రత్యేక సెక్యూరిటీ వింగ్ డిఎస్‌పి నరుకుల శ్రీనాథ్, కేతినేని చలపతి, పోటు శ్రీను, మీర్జా మహీబు ,కొమ్మినేని ప్రసాద్ పాల్గొన్నారు.

## అసంక్రమిత వ్యాధుల నివారణ మందుల కిట్లు పంపిణీ

**హసన్‌పర్తి 1నవంబర్ ప్రభాతవార్త:**

ఉన్నతమైన జీవనం ఆరోగ్యకరమైన అలవాట్లు పాటించాలని స్థానిక డివిజన్ కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. మంగళవారం హసన్‌పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మాట్లాడుతూ అసంక్రమిత వ్యాదుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోందని అదుపులో ఉంచేందుకు ప్రభుత్వం ఎం.సీ.ఓ కార్యాక్రమాల ద్వారా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని వ్యాదులకు గురైన వారికి ఈ కిట్లు పంపీణీ చేస్తాన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి వాణిశ్రీ తదితరులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## కల్లూరులో లక్కినేని సత్యం ప్రధమ వర్ధంతి



**కల్లూరు, నవంబర్ 01, ప్రభాతవార్త**

స్వర్గీయ లక్కినేని సత్యం వర్ధంతిలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నిస్వార్థమైన రాజకీయ నాయకుడు, బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం తాపత్రాయపడే గొప్ప మానవతావాది, తన రాజకీయ జీవితంలో పదవులను ఆశ్రయించని ఏకైక గొప్ప నాయకుడు సత్యం అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురుకుల ఈశ్వరరావు, దామల రాజు, భూక్య శివకుమార్ నాయక్, మాజీ ఎక్కిరాల పిచ్చయ్య, షేక్ జానిపాషా, గూడురు బసిరెడ్డి, తేళ్ళూరి చుక్క, రావూరి సీతారాములు తదితరులున్నారు.

## ఆశా వర్కర్లు సాధించిన లక్ష్యాలపై సమీక్ష



**కల్లూరు, నవంబర్ 01, ప్రభాతవార్త**

కల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం జరిగిన ఆశా డే సమీక్ష సమావేశంలో వైద్యాధికారి డాక్టర్ సురేష్ మాట్లాడుతూ ప్రతి గర్భిణీ 84 రోజుల్లోపు నమోదు చేసుకుని, వారికి అవసరమైన పరీక్షలు నెల నెలా చూపించాలని, సుఖ ప్రసవం కోసం మంచి పోషకాహారం, చిన్న చిన్న వ్యాయామాలు చేపించాలని, ప్రతి గర్భిణి స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించేలా చూడాలని, నావజాత శిశు సంరక్షణ, మాతృ సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి శిశువుకు పూర్తి వ్యాధినిరోధక టీకాలు ఇప్పించాలని, 2025వ సంవత్సరం నాటికి టిబి. వ్యాధిని మన సమాజంలో లేకుండా చేయాలని తదితర అంశాలపై ప్రతి ఆశ సాధించిన లక్ష్యాలపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో జే. రేవతి, కె.జయశ్రీ, పి. విజయశ్రీ, ఛార్లెస్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు పాల్గొన్నారు.

## సహజ ప్రసవాల సంఖ్య పెంచాలి



**తల్లాడ, ప్రభాతవార్త, నవంబర్ 1**

తల్లాడ పిహెచ్‌సి లో ఆశా కార్యకర్తల సమావేశం వైద్యాదికారి డాక్టర్ వి నవ్యకాంత్ అధ్యక్షతన జరిగింది. ప్రతి గర్భిణీ స్త్రీ పేరున కెసిఆర్ కిట్‌ను గర్భిణీ అయిన వెంటనే ఆన్‌లైన్ చేయాలన్నారు. ఆశా కార్యకర్తలు వారికి కేటాయించిన గ్రామాల్లో ఇంటింటి సర్వే చేసి ఎలాంటి వ్యాధులతో బాధపడుతుంటే వారిని పల్లె దవాఖానాలకు గానీ, తల్లాడ పిహెచ్‌సికి గాని రిఫర్ చేయాలని తెలిపారు. ఇంటింటి సర్వే చసేప్పుడు ప్రజలకు ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, ఏదైనా జ్వరం, జలుబు, దగ్గు, లక్షణాలు ఉంటే వెంటనే సమీపంలోని వైద్యశాలకు వెళ్లాలని ప్రజలకు తెలియజేయాలన్నారు గర్భిణీ స్త్రీలు ప్రభుత్వ ఆసుపత్రుల లో ప్రసవం చేయించుకోవాలని ప్రభుత్వ ఆసుపత్రులలో నార్మరీ డెలివరీలు ఎక్కువగా చేస్తారని తెలిపారు. సహజ ప్రసవాల వల్ల స్త్రీలకు భవిష్యత్‌లో ఎలాంటి సమస్యలు రాకుండా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ జ్యోతి, సిహెచ్‌ఓ భాస్కర్, హెల్త సూపర్వైజర్ పెద్ద పుల్లయ్య, రాజేశ్వరీ, ఎఎన్ఎంలు, పల్లెదవాఖానా వైదు ్యలు, అన్ని గ్రామాల, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దళితుల స్థలాలలో క్రీడా ప్రాంగణం నిర్మించొద్దు



*నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*
గువ్వలగూడెం గ్రామంలో దళితులకు కేటాయించిన స్థలాలలో ప్రభుత్వ క్రీడా ప్రాంగణం నిర్మించడాన్ని వెంటనే విరమించుకోవాలని ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు వంగూరి ఆనందరావుమాదిగ డిమాండ్ చేసారు. ఈ మేరకు మంగళవారం ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు వంగూరి ఆనందరావు మాదిగ ఆధ్వర్యంలో దళితులు స్థానిక మండల తహసీల్దార్ దార ప్రసాదుకు వినతిపత్రం అందచేసారు. ఈ సందర్భంగా వంగూరి ఆనందరావుమాదిగ మాట్లాడుతూ గువ్వలగూడెంలోని దళితులకు చెందిన పాతగూడెం తమ పూర్వీకుల నుంచి సంక్రమిస్తూ వస్తున్న స్థలాలని ఆయన చెప్పారు. 33 ఏళ్ళ క్రితం దళితులకు కొత్తకాలనీ ఇచ్చారని, ఇందులో వందల కుటుంబాలు జీవిస్తున్నారని ఆయన చెప్పారు. ఒక్కో ఇంటిలో నాలుగైదు కుటుంబాలు కల్సి నివసించాల్సి వస్తోందని ఆయన చెప్పారు. ఆనాడు ప్రభుత్వం దళితులకు ఇచ్చిన పాతగూడెం స్థలంను యధావిధిగా గ్రామంకు చెందిన దళితులకే ఉంచాలని, అందులో ఎటువంటి క్రీడా ప్రాంగణంను నిర్మించవద్దని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో గువ్వలగూడెం గ్రామ దళితులు కొలికపొంగు నర్సయ్య, వంగూరి పెద్దబంగారు, బొల్లికొండ వెంకటనారాయణ, కొలికపొంగు ఏసోబు, కొలికపొంగు వీరబాబు, దాసరి నాగేశ్వరరావు, గుంజులూరి ప్రశాంత్, వంగూరి నాగయ్య, వంగూరి ఉపేందర్, వంగూరి నాగరాజు, కొలికపొంగు రాములు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రమహాసభలను జయప్రదం చేయండి



*తిరుమలాయపాలెం, ప్రభాతవార్త*
వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరుతూ తెట్టెలపాడు, పిండిప్రోలు, కేశవాపసురం గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాష్ట్ర మహాసభలకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్‌తో పాటు జాతీయ రాష్ట్ర నాయకులు పాల్గొంటారని రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గ్రామాలలో సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను మాట్లాడుతూ. అనునిత్యం ప్రజల కష్టసుఖాలలో ఎల్లప్పుడూ వెన్నంటే ఉండి సమస్యలను పరిష్కరించడంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారని ఆయన అన్నారు. ఈ నెల 5,6,7వ తేదీలలో ఖమ్మం నగరంలోని వ్యవసాయ కార్మిక రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు పద్మనాభల సుధాకర్, పిండిప్రోలు సీపీఎం గ్రామ శాఖ కార్యదర్శి పప్పుల ఉపేందర్, దొండేటి నిర్మలరావు, పప్పుల ప్రరసాద్, పిట్టల పాపారావు, తుళ్ళూరి నాగేశ్వరరావు, రేపాకుల వెంకన్న, వేగునాటి వెంకట్రావు, వెంకట్ నర్సయ్య, రాములు, కృష్ణ పాల్గొన్నారు.

## వ్యాధుల పట్ల విద్యార్థులు జాగ్రత్తలు వహించాలి




*గార్ల, నవంబర్1 ప్రభాతవార్త:*
జన్యుపరమైన, మానసికపరమైన, సీజనల్ పరంగా వచ్చే వ్యాధుల పట్ల విద్యార్థులు, యువత ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని ఆర్‌బిఎస్‌కె వైద్యురాలు డాక్టర్ సాయిలక్ష్మి సూచించారు. రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమంలో భాగంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై కళాశాల ప్రిన్సిపాల్ ఆర్. గోవిందరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అనంతరం ఆమె మాట్లాడుతు పుట్టిన నాటి నుండి 18సంవత్సరాల వయస్సున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని సంబందిత మందులను ఇవ్వడం జరుగుతందని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతియేటా ఆర్‌బిఎస్‌కె ద్వారా మండలంలోని విద్యాసంస్థలలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, జోగ్యానాయక్, వేముల రవీందర్, గొడుగు సోమన్న, తోట నాగేశ్వరావు, రాంబాబు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి యు.శ్రీనివాస్, ఏ.ప్రసాద్, స్రవంతి, సుజాత, పి.నాగేశ్వరావు, సిబ్బంది విమల, అంబేద్కర్, రాజశేఖర్, తదితరులున్నారు.

## ఆలస్యం చేయక దృవీకరణ పత్రాలను జారీచేయాలి

*గార్ల, నవంబర్1 ప్రభాతవార్త:*
పోలీస్ కానిస్టేబుల్, ఎస్సై పోస్టులకు సన్నదం అవుతున్న మండల పరిధిలోని ధరఖాస్తులు చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు ఆలస్యం చేయక వెనువెంటనే సంబందిత దృవీకరణ పత్రాలను జారిచేయాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా సెక్రటరీ ఏసుమల్ల రాజశేఖర్ అన్నారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాముకు వినతి పత్రం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఈనెల 10వరకు పార్ట్-2 దృవీకరణ పత్రాల పరిశీలన ఉన్నందున ధరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ అభ్యర్థులకు త్వరగా జారిచేసి సహకరించాలని, సమయానికి పత్రాలు అందకపోతే బంగారు భవిష్యత్‌ను కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన కోరారు.

## క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని వినతి



*గార్ల, నవంబర్1 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రప్రభుత్వం వివిధ రకాల కేటగిరిలలో ఉద్యోగపోస్టులను భర్తిచేస్తున్నందున శరీరవ్యాయామం పెంపొందించుకోవడానికి సరియైన క్రీఢామైదానం ఎంతో అవసరమని తక్షణమే మండల కేంద్రంలో క్రీఢామైదానం ఏర్పాటుకు పూనుకోవాలని తెలంగాణ యాదవ మహాసభ జిల్లా అద్యక్షులు సూత్రపు రాజు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ రవీందర్‌కు వినతిపత్రం అందించి కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు మండల కేంద్రంలో క్రీఢామైదానం లేకపోవడంతో వ్యాయామం, దేహదారుఢ్య పరీక్షలకు ఎంపిక కోసం సరియైన వసతి లేకపోవడంతో రోడ్ల వెంట అవస్థలు పడుతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. తక్షణం మండల కేంద్రంలో క్రీఢామైదానం ఏర్పాటు చేసి నిరుద్యోగ యువత ఉద్యోగాల ఎంపికకు సహకరించాలని కోరారు. ఈకార్యక్రమంలో బత్తిని సంపత్, గంగావత్ అరుణ్, లచ్చు, సాయి, తదితరులు ఆయన వెంట ఉన్నారు.

## రాష్ట్రమహాసభలను జయప్రదం చేయండి

*గార్ల, నవంబర్1 ప్రభాతవార్త:*
పిడిఎస్‌యు తెలంగాణ రాష్ట్ర మూడవ మహసభలను జయప్రదం చేయాలని పిడిఎస్‌యు మండల అద్యక్షులు నరేష్ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో మహసభలను విజయవంతం చేయాలని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు కళాశాల, పాఠశాలల విద్యార్థులు ఎదర్కోంటున్న సమస్యల పట్ల ఎన్నో ఉద్యమాలు త్యాగాలు చేస్తున్న పిడిఎస్‌యు ఈనెల 4, 5వతేదీలలో వరంగల్ పట్టణంలో రాష్ట్రమహా సభలను నిర్వహించడం జరుగుతుందని, రాష్ట్ర నలుమూలల నుండి విద్యార్థి ప్రతినిధులు పాల్గొంటారని, ఈమహసభలలో విద్యా వ్యతిరేక విధానాలు, శాస్త్రీయ విద్య సాధించే ధిశగా నూతన విధానాల రూపకల్పన చేసి చర్చించడం జరుగుతుందని, అధికసంఖ్యలో విద్యార్థులు, మేధావులు, ప్రజావాదులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి మునగాల మహేష్ కుమార్, అఖిల, సింధు, మేఘన, తదితరులున్నారు.




## రాహుల్‌గాంధీతో కల్సి 150 కి.మీ నడిచిన అంజనీ



*నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*
తెలంగాణ రాష్ట్రంలో ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ గత ఏడు రోజులుగా చేపట్టిన భారత్ జోడో పాదయాత్రలో నేలకొండపల్లికి చెందిన యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ రాహుల్‌గాంధీతో కల్సి 150 కిలోమీటర్‌లు పాదయాత్ర చేసారు. సిఎల్పీ లీడర్ మల్లు భట్టివిక్రమార్క సారధ్యంలో జెర్రిపోతుల అంజనీ ఈ పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ మాట్లాడుతూ ఏఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీతో కల్సి భారత్ జోడో పాదయాత్రలో పాల్గొనడం తనకు ఎంతో ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. భారత్ జోడో పాదయాత్ర వలన రోభోయే రోజులలో రాష్ట్రంలో కాంగ్రేస్ పార్టీ అధికారం లోకి రావడం ఖాయమని ఆయన చెప్పారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేషంగా స్పందన లభిస్తోందని ఆయన తెలిపారు.

## కూశయ్య ఆశయాల సాధన కోసం ఉద్యమించండి



*నేలకొండపల్లి, నవంబర్ 1 ప్రభాతవార్త:*
వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు అమరజీవి నెల్లూరి కూశయ్య ఆశయాల సాధన కోసం కార్యకర్తలు ఉద్యమించాలని సిపిఎం జిల్లా నాయకుడు బండి రమేష్ పిలుపు నిచ్చారు. మంగళవారం మంద్రాజుపల్లిలో సిపిఎం నాయకుడు స్వర్గీయ నెలూరి కూశయ్య 29వ వర్ధంతిని ఘనంగా కూశయ్య స్థూపం వద్ద ఉన్న చిత్రపటంకు ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళలు అర్పించారు. పెద్దిరాజు నర్సయ్య అధ్యక్షతన జరిగిన సభలో రమేష్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో నెల్లూరి కూశయ్య చేసిన పోరాటాలు ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన చెప్పారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న రైతాంగ, ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించడమే నెల్లూరి కూశయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి, సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చా నర్సింహరావు, వెంకటయ్య, లక్ష్మయ్య, వెంకటనర్సయ్య, రాధాకృష్ణ నెల్లూరి కూశయ్య కుమారుడు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

